# 'వలపు వేటు'

—'వియోగి'

"మా బాస్ ఇంట్లో పార్టీ ఉంది...అందరూ వస్తున్నారు" కాఫీ తాగుతూ చెప్పాడు సుధాకర్.

"మీరూ వెళ్ళాలన్న మాట!" శ్వేత అంది నిర్లిప్తంగా.

"ఆ వెళ్ళాలి...ఒంటరిగా కాదు..." చెప్పాడు.

ఉలిక్కిపడింది శ్వేత...అతని కళ్ళల్లోకి చూసింది. "అందరూ ఫ్యామిలీసుతో వస్తున్నారు...మనం కూడా..."

శ్వేత వదనంలో చిన్న మెరుపు మెరిసి మాయమైంది. "కాని మనకెలా కుదురుతుంది... ఇద్దరు పిల్లలు...నే ఉంటాను...మీరు తొందరగా వచ్చేయండి..."

"ఫర్వాలేదు...వాళ్ళని కూడ తీసుకు వెళదాం"

శ్వేత మాట్లాడలేదు. మౌనంగా వుంది. ఈ మధ్య కాలంలో ఇద్దరూ పార్టీలకు వెళ్ళలేదు...పిల్లల్ని పరాయి ఇళ్ళకు తీసుకుపోవడం లేదు.

బాబు ఉదయ్‌కు నాలుగేళ్ళు. తెగ అల్లరి చేస్తాడు. పాప సంధ్య కొత్త ప్రదేశంలో ఓ పట్టాన చంక దిగదు. అంతే కాదు అందరూ ఖరీదైన బట్ట లేసుకొస్తే...తాను తన భర్త చాలా సింపుల్‌గా వెళతారు.

సహృదయంతో సింప్లిసిటీ వీరికిష్టం అని మెచ్చుకుంటారు. గడుసువారైతే డబ్బు ఆదా చేస్తున్నారని దెప్పి పొడుస్తారు. ఆడంబరులైతే వీరి బీదతనానికి నవ్వుకుంటారు.

"మంచి డ్రస్సు లేదు..." శ్వేత అంది స్వగతంగా "ఏం పర్వాలేదు...పిలిచింది మా · బాస్! కొంచెం తక్కువ రకం వేసుకెళితేనే అన్ని రకాలుగా బాగుంటుంది" చెప్పాడు.

శ్వేత పిల్లల్ని తయారుచేసి తను తయారయ్యే సరికి కొంచెం ఆలస్యం అయింది. జల్లు కూడ పడసాగింది.

కన్‌వేయన్సు కొంచెం ఇబ్బంది. అద్దె తక్కువని ఔట్ స్కర్ట్సులో కాపరం చేస్తున్నారు. తనొక్కడే అయితే సైకిలు మీద పోగలడు–దగ్గర దావు అయితే నడ చ్చు. కాని దూరం.

"ఆటో తీసుకు వస్తారా?" మొహం చిట్లించి అడిగింది. ఇంత కష్టపడి మేకప్ చేసుకుంది వర్షంలో తడవడానికి కాదుగా.

"నాలుగడుగులు వేస్తే రోడ్డు మీద చేరుకోవచ్చు" అయిష్టంగా అన్నాడు సుధాకర్.

"కాని వాన...పిల్లలకు రోగాలొస్తే కష్టం!"

"అబ్బ ఆటో లోపలికొస్తే వాడిష్టం వచ్చినట్టు అడుగుతాడు...ఓ ఐదు రూపాయిలు ఊరికే వేస్టు" చెప్పాడు.

శ్వేత మనసు చివుక్కుమంది.

ఐదు రూపాయిలు ముఖ్యమా... తను...పిల్లలు తడవకుండా గమ్యం చేరడం ముఖ్యమా!

"సరే–ఏం చేస్తాను...తెస్తాలే...పొరపాటు వాదే...మిమ్మల్ని బయలు దేరదీయడం" విసుక్కుంటూ సైకిలు మీద వెళ్ళాడు.

"ఈ మధ్య ఈయనికి విసుగు ఎక్కువైంది!" స్వగతంగా అనుకుంది.

పెళ్ళయిన కొత్తల్లో పల్లెత్తు మాట అనేవాడు కాదు. కాలుకింద పెడితే కందిపోతుందేమో నన్నంత అపురూపంగా చూసుకునేవాడు! ఏవమ్మా ఆ ప్రేమలు? ఎక్కడ దాక్కున్నాయి?"

"ఆటో...ఆటో...!" అంటూ పిల్లలు ఆటోలో కూర్చున్నారు. "అవును మరి. ఈ మధ్య ఆటోలో ఎక్కలా వాళ్ళు" అనుకుంది.

"పదిహేను రూపాయిలు" చెప్పాడు సుధాకర్.

"కానివ్వండి...బ్రతకడమే పెద్ద ఖర్చు" విసుక్కుంటూ కూర్చుంది.

ఆటో రయ్‌మని బయలుదేరింది.

పెద్ద ప్రాక్టికల్ జోక్ ఏమిటంటే రోడ్డుమీద అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లని–!వెహికల్ బ్రేకర్లు కనిపిస్తూ ఉంటాయి. ఈ మధ్య కాలంలో ఏ రోడ్డు...పేరుక తగ్గట్టు లేద

ట్యాప్ వాటర్ రిపేర్ల కోసం... తవ్వారో లేదో...టెలిఫోన్ కోసం...కేబుళ్ళ కోసం తవ్వాల్సి వచ్చింది. అడపా దడపా వచ్చే రాజకీయ నాయకుల స్వాగతాలకు ఎలాగు గతుకులు తప్పవు.

శ్వేత ఆలోచనల్లోంచి తేరుకునేసరికి ఆటో ఓ పెద్ద బంగళా ముందు ఆగింది.

అప్పటికే ఆవరణలో కార్లు...స్కూటర్లు వగైరాలు దర్శనమిచ్చాయి.

"హలో...సుధాకర్! ఇంత లేటేంటి?" విస్ఫారంగా అడిగాడు బాస్ శ్రీపతి.

"సారీ...మా శ్రీమతి తయ్యారయ్యే సరికి...ఇలా అయిపోయింది" అవలీలగా నెపం శ్వేత మీద నెట్టేశాడు సుధాకర్.

"నమస్తే!" శ్వేత చెప్పింది.

"శ్రీపతి సార్...మా బాస్...శ్వేత మా ఆవిడ...వాడు ఉదయ్/ఇది సంధ్య!" పరిచయం చేశాడు.

"ముచ్చటగా ఉన్నారు" శ్రీపతి మెచ్చుకున్నాడు.

ఆ ఉన్నారు లో తను కూడా లేదు కదా అని అనుమాన పడింది శ్వేత.

"పార్టీ మిద్దెపైన–అటు మెట్లున్నాయి–పైకి వెళ్ళండి" శ్రీపతి చెప్పాడు.

"సరేసార్..." సుధాకర్ కదిలాడు.

బఫే టేబుల్ దగ్గర వడ్డిస్తున్న చందనను చూసి ఆశ్చర్యపోయింది శ్వేత.

"చందూ నువ్విక్కడ!" ఆనందంతో అరిచింది.

ఆహుతులు ఇటు తల తిప్పి చూశారు. చందన కొంచెం ఇబ్బందిగా చూసింది.

శ్వేత సర్దుకుంది.

"శ్వేత! నువ్వు మీ పిల్లలా?" చందన అడిగింది.

"ఆ! మావారు సుధాకర్!" శ్వేత చూపించింది.

చందన తలాడించింద.

"ప్లేట్ తీసుకోండి...వడ్డిస్తాను..." చెప్పింది.

బఫే కాబట్టి....మీల్స్ ప్లేట్ తీసుకుని విలబడితే వడ్డించేవాడు ఆ ప్లేట్‌లో ఇంత పడేస్తాడు.

శ్వేత ఈ మధ్య తను చూసిన

తర్వాత ఆమె సిగ్గుగా తల దించుకుని వెళ్ళి పోయింది. సరాసరి సరస పక్కకెళ్ళి నిలబడింది. "ఇంత సేపూ మాటలు సాగినా మాటమాత్రం గానైనా తన చెప్పు తెగిన సంగతి తెలపనివ్వలేదు" అనుకుంటూ మరోసారి నవ్వుకుంటూ ఆమెకి ఎదురొచ్చాడు

"ఆయాం సారీ".! అన్నాడు. "ఎందుకు?"

"మీ చెప్పులు ఇందాక నేనే తెంపేసి వుంటాను మీ కాలు చెప్పు తొక్కినప్పుడు" 'యామై కరెక్ట్?' చిలిపిగా అడిగాడు.

"అవుననుకోండి"

"అందుకే సారీ చెప్పాను" అన్నాడు..

"నో సారీ! నా చెప్పు పాతదే!. ఇట్స్ ఓకే!" అంటూ లోపలికి నడవబోతోంది.

"ఏం! నాతో కలసి ఓ కప్పు కాఫీ త్రాగకూడదా?"

"ఇప్పుడెందుకు లెండి!.ఇది హాస్పిటల్ కదా! బావుండదు".

"కాఫీ బాగుండదా! నాతో వచ్చి తాగడం బాగుండదా!"

"మీరలా అంటే నేనేం చెప్పాలి?"

"ఏం చెప్పొద్దు.. నాతో రండి"..

"అసలే వేడిగా వుంది".

"ఆసంగతి ఇందాకే ఐసీస్ మనం ఢీకొన్నప్పుడే తెలుసుకున్నాను! మీ శరీరం ఎంత ఆవిర్లు కక్కుతుందో" అన్నాడు.

"అంటే?"

"వయసు తీరు.అది అంతే! పోనీ కూల్ డ్రింక్ తీసుకుందాం! రండి".

ఆమె అతని మొండితనం గ్రహించి, మారు మాట్లాడక అతని వెంట నడిచింది.

ఇద్దరూ కూల్‌డ్రింక్ తాగారు..

"మీకు ఇష్టమై 'మాజా' తాగుతున్నారా? లేక నేను అది తాగుతున్నానని మీరూ అదే తాగుతున్నారా?" అడిగింది లత సందేహంగా.

"లేదు. నాకు ఇదే ఇష్టం. నేనెప్పుడూ ఇదే ఎక్కువగా తాగుతాను".

"నేనూ అంతే" అంది లత నవ్వుతూ.

"చూశారా! అనుకోకుండా మన టేస్టులు కూడా కలిశాయి" అన్నాడు చొరవగా.

ఆమె మాట్లాడలేదు.

తాగడం పూర్తిచేసి "వెళదామా?" అంది.

"ఆ పదండి!" అంటూ బిల్లు చెల్లించి ఆమె వెంటే వచ్చాడు.

ఆమె అతని గురించి ఆలోచిస్తోంది..

"ఏమిటీ! ఇతని ఇంటరెస్టు తనమీదా?" అనుకుంటూ. మళ్ళీ తనలో తానే "నాకు మాత్రం లేదా అతనిపైన ప్రత్యేక అభిమానం? మాట్లాడాలి!, చూడాలి!, అతను తన కళ్ళ ముందే తిరుగాడుతుండాలి!, గంటల తరబడి అతనితో కబుర్లు చెబితే బాగుండేది అన్న ఆలోచనా... ఇదంతా ఎందుకు జరుగుతోంది? ఏం! అతను కూడా తనమీద చూపించిన శ్రద్ధ, ఆసక్తి, కబుర్లు, కల్పించుకుని మాట్లాడడం, తను వచ్చే వేళ చూసుకుని తప్పనిసరిగా హాస్పిటల్‌కి ఎంటరై గేటు దగ్గరే ఏదో వంకతో తారట్లాడడం, ఇవి తనకోసం కాక తనకు కూడా వస్తున్న మాధవి కోసం కాదు కదా? ఏమిటీ మార్పు? ఏమిటీ ఆలోచన? ఏమిటీ ఆకర్షణ?" ఇలా ఆలోచిస్తూ దారిలో అడ్డంగా వున్న రాయికి కాలు తగిలి పడబోయింది.

గబుక్కున చేయి పూతం అందించిన వినయ్

"ఏయ్! ఏమిటీ పరధ్యానం? కాస్తలో పడేదానివి కదా! అంతగా ఏం ఆలోచిస్తున్నావు?" అన్నాడు.

ఆమె ఆశ్చర్యంగా తనవే చూడడం గ్రహించి

"అయామ్ సారీ! ఏక వచన ప్రయోగం చేశాను కదా! పద్దాకేమోనన్న భయం కలిగి కాస్త చనువుగా.." అంటూ నసిగాడు.

ఆమె నవ్వేసింది.

"ఇట్సాల్‌రైట్! మీరు లతా అని పిలిచినా నేనేమీ అనుకోను!" అంటూ ముందుకు నడిచింది.

ఇద్దరూ సరస మంచం దగ్గరకు వచ్చారు.

"ఎక్కడికెళ్ళావే ఇంతసేపు? ఇంక మనం వెళ్ళొద్దా ఏం?" అంది మాధవి.

"ఏం పాపం! ఆవిడ చెప్పులు తెగిపోతే కుట్టించుకు వచ్చింది."

"అయితే నీవు తోడు వెళ్ళావా అన్నయ్యా?" సరస వేళాకోళంగా అంది.

"పోనీ! అలాగే అనుకో!" అని అతడు అంటుండగా గోపాలరావు, అఖిల్ వచ్చారు.

వార్డును చూసి,

"ఇంక మేము వస్తామే సరసా!" అంటూ మిగతా వార్డుకి కూడా చెప్పి బయటకు వచ్చారు లత, మాధవి.

గోపాలరావు సరసని పలకరించాడు.

"ఏమ్మా! ఇప్పుడెలా వుంది? అంటూ.. సరస తల వూపింది ఫర్వాలేదన్నట్టు.

"కాలుకి కట్టిన కట్టు మరో వారం రోజుల్లో విప్పుతారు. ఇంక ఇంటికి వచ్చేస్తా! ఇక్కడ నాకు చాలా బోర్‌గా వుంది" అంటుంటే మధ్యలో అందుకున్న తండ్రి

"ఏం! ఇంత మందిమి వస్తూ పోతున్నాము! అక్కడ నీకు రెస్టు వుండదు. ఇక్కడ కాబట్టి ఇలా అణిగిమణిగి వున్నావు, ఒక విధంగా డాక్టరు గారికి థాంక్స్ చెప్పాలి. నిన్ను గదమాయించయినా ఇక్కడ వుండేట్టు చేసి మా ప్రాణాలు తోడెయ్యకుండా కాపాడినందుకు.." అంటుంటే

"ఏమిటండీ ఆ మాటలు? సౌందర్య కోపంగా అన్నది. ఆమె గ్రహిస్తూనే వుంది. అతనిలో మార్పు. మాటలలో, చేతలలో వింత ప్రవర్తన. ఈ మధ్యకాలంలో బాగా మారిపోయాడు. నిర్లక్ష్యం, నిష్ఠూరాలు పెనవేసుకొని వున్నాయి అతని మాటలలో ఏదో ఇక్కడకు వస్తున్నది ప్రేమతో కాక, తప్పనిసరి అయి వస్తున్నట్టుగా అనిపిస్తోంది తనకి. ఒక విధంగా తనకి తెలుసు అతనిలోని ఆ మార్పుకి, విముఖతకు కారణం!.

అయినా అసలు మార్పు తననుంచి రావాలి నిజానికి. కానీ రివర్స్‌గేర్‌గా, సంఘటన జరిగిన తర్వాతే అతనే మారి తనవే ఏడిపిస్తున్న ఆ మహమ్మారి లాంటి అతనిలో రగిలే సంఘర్షణ ఏమిటి?

మరి కాసేపు వున్నాక గోపాలరావు, అఖిల వెళ్ళిపోయారు. సరస పడుకుంది. వినయ్ కిరణ్ రూమ్‌లోకి వెళ్ళాడు. సౌందర్య మేగజైన్ అందుకుంది మనసు కుదుటపర్చుకోవాలని. అయినా ఆమెకు తొలిసారి దుఃఖం పెల్లుబికింది. తనకు తెలియకుండానే తనకు జరిగిన అన్యాయానికి, మోసానికి. కన్నీళ్ళు జలజలా రాలసాగాయి.

-(సశేషం)

## 'జీన్స్' జంటతో మరో చిత్రం



ఒ చిత్రం హిట్టయితే మళ్ళీ అదే కాంబినేషన్‌తో ఏ చిత్రం వస్తుందా అని అభిమాన ప్రేక్షకులు ఎదురు చూస్తుంటారు. బహుభాషా చిత్రం 'జీన్స్' విజయవంతంగా నడుస్తుండడంతో ఆ చిత్ర నిర్మాత అమృతరాజ్ మళ్ళీ ప్రశాంత్, ఐశ్వర్యారాయ్‌ల కాంబినేషన్‌తో ఒక చిత్రం నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. కాకపోతే ఈ చిత్రానికి దర్శకుడుగా మాత్రం అగస్త్యన్‌ని ఎంచుకున్నారు.

ఆ విషయంలో.

"ఏ మనిషయినా ఇలాంటి స్థితిలో వున్నారంటే మనను పారేసుకోవడమే!. మనసు తెచ్చేసుకోవడం ఎలా?. అంటే లవ్‌కి సంబంధించిన సబ్జెక్టయితేనే ఈ ఆలోచనలు, నవ్వులు, ఆదమరుపులు, ఉలికిపాటుతనాలు, మౌనాలు" అని అభిప్రాయపడ్డ ప్రతిమ ప్రీతిని అడిగింది

"ఏం జరిగింది?".

"ఏం లేదు!, ఈ రోజు కాస్త కేసులెక్కువ వచ్చాయి, బాగా అలసిపోయాను"

"అంతదానికి రెస్టు తీసుకుంటే సరిపోతుంది కదా! ఆలోచనలూ, పరధ్యానాలు, నవ్వులు. తత్తరపాటులు ఎందుకు? "

"ఏం మళ్ళీ అనుమానం వచ్చిందా నా మీద?"

"మనం ప్రొఫెషనల్స్‌మి! మనకి ఆదమరుపు పనికిరాదు. పరధ్యానంగా, మతిమరుపుగా వున్నామంటే రోగులు మన చేతిలో ప్రాణాలు పెట్టారన్న విషయం కూడా మరచిపోయి ప్రవర్తిస్తాం!. అనక వాళ్ళ ప్రాణాలను బలిగొన్నవారమవుతాము" అంటూ రెచ్చిపోతూ స్పీచ్ ఇచ్చింది."

"మమ్మీ నన్నొక చిన్నపిల్లలా ట్రీట్ చేయకు! నీవు అనుకుంటున్నదీ, ఊహిస్తున్నదీ, అనుమానిస్తున్నదీ ఏదీ లేదు నాదగ్గర! నేను పర్‌ఫెక్ట్! అని నీకెన్నోమార్లు చెప్తాను. ఏదైనా వుంటే నేను నీకు చెప్పకుండా వుంటానా" అంది అక్కడి మంచి లేస్తూ!.

ఇలాంటి వాద ప్రతివాదాలు, ఆలోచనలు, సంఘరణలు ఇటీవల కాలంలో వారిమధ్య ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి.

** ** **

సరసకి కాస్త నయమయింది. తలకి తగిలిన గాయం తగ్గింది.. కానీ ఫ్రాక్చరయిన కాలుకి కట్టు విప్పాలంటే మరో వారం అవుతుందన్నాడు డాక్టరు.

ఇంటి దగ్గర చేసే వాళ్ళూ, చూసే వాళ్ళూ లేరని, అయినా తమ మాట ఆమె విన్పించుకోదని, ఎంత ఖర్చయినా హాస్పిటల్‌లోనే జాయిన్ చేశారు సరసని.

సరసకి జడ దువ్వి క్లిప్ పెడుతోంది సౌందర్య. అంతలో డాక్టర్ కిరణ్ వచ్చాడు. అతనితో వినయ్ కూడా వచ్చాడు.

"మీ దయ వల్ల మా సరస మళ్ళీ మామూలు మనిషయింది బాబూ!" అంది సౌందర్య.

"నేనే కాదు, చెల్లెలుకి ఉపచర్యలు, ట్రీట్‌మెంట్‌లో సహాయం అందించిన గ్రేట్‌నెస్ వినయ్‌కి వుంది."

"ఏది ఏమైనా మా అమ్మాయిని అవిటిది కాకుండా కాపాడినందుకు మీకేం బహుమతి కావాలో చెప్ప బాబూ.." అడిగింది. అతని అద



దర్శకులు చిత్రాలలో నటించడం కొత్త కాకపోయినా కచ్చితంగా ఒక విశేషమవుతుంది. కళాతపస్వి. కె. విశ్వనాథ్ లోగడ 'శుభసంకల్పం', 'వజ్రం' చిత్రాలలో నటించిన విషయం గుర్తుండే వుంటుంది. ఇప్పుడాయన 'కాక్కైసిరగానిలే' అనే చిత్రంలో ఓ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.ఇందులో పార్తివన్ హీరోగా, ప్రీతి హీరోయిన్‌గా నటిస్తున్నారు.

రణకు, ఆపేక్షకు అతనేమయినా తన కూతుర్ని లవ్ చేశానంటే ఆ అమెరికా సంబంధం తప్పించేసి, సరస ప్రేమించిన కుర్రాడినీ గెంటేసి, ఆరడుగుల అందగాడు, ఆస్తిపరుడు, ఓ పెద్ద నర్సింగ్ హోం యజమాని .తనకి బాగా నచ్చాయి. అత్తకి నచ్చితే చాలదా అల్లుడి గుణగణాలు! అనుకుంది మనసులో!

అతనేం మాట్లాడలేదు..

ఆమె మళ్ళీ మళ్ళీ రెట్టించింది.

సరస అతడిని అదోలా చూసింది. నవ్వింది. సిగ్గు పడింది.

ఆమె భావం వేరు. అతని ఆలోచన వేరు. ఆల్‌రెడీ ఆమె కార్తీక్‌ని తన 'ఫ్రెండ్' అని చెప్పి పరిచయం చేసింది కూడా ఈ ట్రీట్‌మెంట్ జరుగుతున్న కాలంలోనే!.

అందుకే పిల్లల మనసులు వేరు. ఆమె కోరిక వేరు.

అయినా అతను.."నాకు అవసరం అన్పించినప్పుడు మీ సహాయ సలహాలు కావాలనిపించినప్పుడు తప్పక అడుగుతాను" అన్నాడు. ఇంతలో నర్సు వచ్చి అతడిని పిలుచుకుపోయింది. అర్జెంట్ కేసు ఒకటి వచ్చిందంటూ!..

** ** **

కిరణ్ పక్క రూమ్‌లోకి వచ్చాడు. కొత్తగా వచ్చిన పేషెంట్‌ని చూస్తున్నాడు. ఆ పేషెంట్ కండిషన్ చాలా సీరియస్‌గా వుంది.

"ఇతనికి వెంటనే ఆపరేషన్ చేయ్యాలి. అపెండిసైటిస్ ఆపరేషన్. అన్నీ సిద్ధం చేయించు. వూ!. క్విక్‌గా జరిగి పోవాలి" అన్నాడు నర్సుతో.

"అలాగే డాక్టర్"అంటూ నర్సు వెళ్ళింది.

మరో పది నిమిషాలలో కిరణ్ ఆపరేషన్ థియేటర్లోకి వెళ్ళాడు.

** ** **

లత, మాధవి వచ్చి సరసతో మాట్లాడుతున్నారు. ఇంతలో అక్కడికి వినయ్ వచ్చాడు. వస్తూనే "మరో వారంలో మీ స్నేహితురాల్లు మీతో కాలేజీకి వచ్చేస్తుందేమో!" సరస సమాధానం వినాలన్నట్టుగా అన్నాడు.

"ఫో అన్నయ్యా! నీ వు మరీనూ! కట్లు విప్పేదే నెక్స్ వీక్‌లో! అలాంటిది కాలేజీకి ఎలా వెళ్ళగలను? అసలు కాలు వస్తుందా? కుంటిగా వుంటుందా?"

"సరసా ఏమిటామాటలు?" తల్లి కంగారుగా అంది ఆమె నోటిని మూస్తూ.

"ఏం జరిగింది"? అంటూ వచ్చాడు కిరణ్.

"మా చెల్లికి ఏదో సందేహం వచ్చిందిలే",

" ఏమని?"

" కట్టు విప్పినా తను నడవగలదా? లేదా? అని" అన్నాడు నవ్వుతూ.

"మరి నీవేమన్నావు?"

ఏదీ! ఈ లోగా నీవే వచ్చావు!.. దాని సందేహం నీవే తీర్చు".

"సరస గారూ! మీకు తొందరపాటే ఎక్కువ! అందుకే ఇన్నాళ్ళిక్కడ వుంచింది!. ఇక పోతే ఏం సందేహం వద్దు. మీరు పర్‌ఫెక్ట్‌గా నడవగలుగుతారు. సందేహం లేదు" అని చిరునవ్వుతో అన్నాడు డాక్టర్ కిరణ్.

ఆమె తల దించుకుంది అదే ఆలోచిస్తూ!.

"వస్తాను, బి హేపీ" అంటూ కిరణ్ మరో రూమ్ కు నడిచాడు.

లత "ఇప్పుడే వస్తా!" అంటూ బయటికి నడిచింది.

మరో రెండు నిమిషాలు ఆగి వినయ్ బయటికి వచ్చాడు ఆమె ఏం చేస్తుందో చూద్దామని!.

లత తన చెప్పు తెగిపోతే గోడ అవతల వైపుకి అనుకుని వున్న కాబ్లర్ వద్దకు వెళ్ళి కుట్టించుకుని తిరిగి వస్తోంది.

అప్పుడు గుర్తుకొచ్చింది వినయ్‌కి. ఇందాక తనే ఆమె కాలి చెప్ప తొక్కాడు చూసుకోకుండా. ఆమె పడబోయింది. అతను నవ్వనిదై ఒడిసిపట్టుకున్నాడు. ఆ క్షణంలో ఇద్దరి హృదయాలూ లయ తప్పాయి. ఆ స్వర్గానుభూతిని ఇద్దరూ అనుభవించారు క్షణకాలం.



సీరియల్



# మగాడా! నీకో నమస్కారం!!

## -జి. రామలక్ష్మి

తనకిష్టం లేని మాటలు, ఇష్టం లేని టాపిక్స్ మాటల మధ్యలో తేవడం మూలంగా కదూ! తను విసుక్కుంది. అంతేనా?

ఏమో?...

ఒక వేళ సరసని దగ్గర చేర్చుకొని ట్రీట్‌మెంట్ ద్వారా దగ్గరయ్యాడో! అవుతున్నాడో! అవబోతున్నాడో! అన్న ఆలోచన, ఇగో తనలో వచ్చిందా?

ఒక వేళ అలాగే జరిగినా తనకేం బాధట మధ్యలో?

ఎవరెలా పోతే తనకెందుకు?

తను ఎన్నుకున్నది, ఆరాధిస్తున్నది, అంకితమై పోయేది ప్రొఫెషన్‌కి మాత్రమే అన్న నిర్ణయానికి తనెప్పుడో వచ్చేసింది. అదీ నలుగురిలో చాలా గొప్పగా చెప్పింది నిర్ణయాన్ని.

మరి ఇప్పుడు తన మనసుకు మరో ఆలోచన వస్తే? నిర్ణయం మారితే? రాంగ్ స్టెప్ తీసుకుంటే? సంఘంలో తను తలెత్తుకుని తిరగగలదా? జనాలు ఛీకొట్టరూ? అయినా మగవారి పట్ల తన అభిప్రాయాన్ని ఎలా మార్చుకోగలదు?

ఏమిటి? ఈ రోజు ఎన్నడూ లేనిది తన మనసు ఇంత తీవ్రంగా, అదీ తన కోసం ఆలోచిస్తోంది?

నో! ఆలోచనలు, అభిప్రాయాలు, నిర్ణయాలలో మార్పు రాకూడదు.

ఎవరిష్టం వారిది! ఎవరి నిర్ణయం వారిది! ఎవరిని ఎవరు అదుపులో పెట్టగలరు? అయినా ఎందుకు పెట్టాలి? ఇలా ఆలోచిస్తూ ప్రీతి తలనెప్పి తెచ్చుకుంది. ఇంక అక్కడ వుండలేక అప్పుడే వచ్చిన డ్యూటీ డాక్టర్‌కి రౌండ్స్ బాధ్యత అప్పగించి హార్టెటాక్ పేషెంట్‌ని ఒకసారి చూసి వచ్చి కారెక్కింది. కారు సరాసరి ప్రీతి నర్సింగ్ హోం వైపు పడిపింది.. కారు వేగం కూడా తన ఆలోచనా తరంగాల అంత స్పీడుగా వుంది. కాసేపటికే నర్సింగ్ హోం వచ్చింది. అలసటగా వచ్చి కూర్చుంది.

ప్రతిమ ప్రీతిని పలకరించింది.

"అలా వున్నావేం? బాగా అలసిపోయావా"?

"నలతగా వుందా? 'ఆర్యూ ఓకే?" అంది.

ప్రీతి ఏమాత్రం డల్‌గా వున్నా ప్రతిమ చూడలేదు. చలా కంగారుపడుతుంది. ఆమె చిన్నపిల్ల కాదు. ఆమె ఓ పేరు గడించిన మంచి డాక్టరు అని తనకీ తెలుసు. అయినా అమ్మ మనసు కదా! తల్లికి పిల్లలు ఎంత ఎత్తు ఎదిగినా పొత్తిళ్ళలో పారాడే పసిపిల్ల వాళ్ళలా కన్పిస్తారు. అదే మరి తల్లి మనసు! తల్లి హృదయం అంటే!.

" ఆయామ్ ఓకే మమ్మీ! కాస్త అలసటగా వుందంతే!" అంది.

ఏ టాపిక్ ఎత్తినా, అడిగినా సంశయం తీర్చుకోవాలనుకున్నా అవి తీరడం మాట దేవుడెరుగు కాని, తల్లి ఆవేదన, అనుమానం,, కంగారు భరించడం చాలా కష్టం. ఆమెలో ఏ మాత్రం అనుమానం తలెత్తినా అది వట వృక్షంగా మారి తల్లడిల్లిపోవడం ఆమె గుణం. తనలోని ఏ మార్పూ అమ్మ చూడలేదు, భరించలేదు, సహించలేదు. అమ్మ తన గురించి ఎంతగా ఆలోచిస్తుందో, బాధపడుతుందో, జాగ్రత్త పడుతుందో తను అంతకన్నా ఎక్కువగానే అవన్నీ అమ్మ పట్ల చూపిస్తుంది..ఈ ఇద్దరి మధ్య అమ్మమ్మ నలిగిపోతోంది. పాపం! తనో పూర్ లేడీ!. ఎటూ చెప్పదు. చెపలేదు. ఏమీ మాట్లాడలేదు. ఏం చేసినా అమ్మతో తంటానే!. అదేమిటో ఇంత వరకూ ఆ తల్లీ కూతుళ్ళ మధ్య నలిగే రహస్యం', 'బాధ' తనకి ఈనాటికీ తెలియదు. ఆఫ్‌కోర్స్! తను ప్రయత్నించింది తెలుసుకోవాలని!

కానీ ఇద్దరికిద్దరే!. ఎప్పటికప్పుడు ఏ టాపిక్ ఎత్తినా రూటు మార్చడం, టాపిక్ ఎత్తి వేయడం! ఇదీ వరస!.

ఆ ఆస్పత్రి నుంచి ఈ ఆస్పత్రికి వచ్చినా ప్రీతి ఆలోచనలు మాత్రం ఏకధాటిగా సాగిపోతూనే వున్నాయి. ఒకొక్కసారి అంతే!.. ఆమె ఏ విషయాన్ని టేకప్ చేసినా చాలా డీప్‌గా ఆలోచిస్తుంది. అంతకన్నా డీప్‌గా వర్క్ చేస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఏ విషయాన్నయినా కూడా తను స్పోర్టివ్‌గా తీసుకోదు. సీరియస్‌గానే టాకిల్ చేస్తుంది. అదేం తత్వమో తనది? అలా అనుకోగానే నవ్వు వచ్చింది.

ఆమె తనలో తాను ఆలోచించుకోవడం, నవ్వుకోవడం పసిగట్టిన ప్రతిమకి కూతురి పట్ల అనుమానం మొలకెత్తింది తనకు చాలా అనుభవం

# ఇన్లాండ్ లెటర్ కథలు

## అమ్మ మనసు



తవలో తాను నవ్వుకుంటున్న కూతుర్ని చూసి సావిత్రమ్మ చొట్టపడిన బుగ్గను చిదిమి ముద్దుపెట్టుకుంది.

మా చిట్టి బంగారుతల్లి, ఆడుకో అమ్మా, నేను స్నానం చేసి వస్తానివుడే అని బాత్రూంలోకి వెళ్లిపోయింది.

తల రుద్దుకుని నీళ్లు పైనుంచి లోటాతో పోసుకుంటూ ఉండగా నీళ్లపై తప తప చిన్నగా కొట్టినట్లుగా శబ్దం వినిపించింది. చెవులు రిక్కరించి వింది. పాప కేరింతలు వినవచ్చాయి.

ఆడుకుంటున్నదిలే అనుకుంటూ ఒంటికి సబ్బు పెట్టికొని నీళ్లు కుమ్మరించుకుంటున్నది. ఇంతలో పాప ఊపిరాడక వెక్కినట్లుగా వినిపించినట్లై తలుపు తీసి చూసింది.

ఇంట్లోనుంచి ఎప్పుడొచ్చిందో పాప బయటవున్న నీళ్ల తొట్టిలోనికి వంగి కనిపించింది. పాప తల నీళ్లలో వుంది. కాళ్లు బయటకు వేళ్లాడుతున్నాయి. పదడుగుల దూరంలో ఉంది.

ఒక్క ఉదుటున వెళ్లిందక్కడికి సావిత్రమ్మ. నీళ్లలో నుంచి తలను బయటకు తీయలేక నీళ్లు మ్రింగుతూ గుటకలు వేయసాగింది పాప. వెంటనే నీళ్లలోనుంచి పాపను చేతుల్లోకి తీసుకుని పాప గుండెమీద మెల్లగా చేత్తో రాసింది. బిక్కపోయి చూడసాగింది పాప. అమ్మను గుర్తుపట్టిన తరువాత మెల్లగా పాప పెదాలపై చిరునవ్వు ప్రత్యక్షమయ్యింది.

పాప మనసు చూసిన తరువాత సావిత్రమ్మ మనసు కుదుటపడింది. చుట్టూ చూసింది. అక్కడికి చేతి వాటం దూరంలోనే ఉన్న వనజాక్షిని చూసి పాప నీళ్లలో పడిపోయి కొట్టుకుంటుంటే పక్కకు తీద్దామని అనిపించలేదా అని కోపం వెళ్లగక్కింది సావిత్రమ్మ.

అందుకామే సావిత్రమ్మను చూస్తూ పకపక నవ్వుతుంటే ఆశ్చర్యపోయి తనను తాను చూసుకుంది. ఒంటి మీద మాలుపోగైనా లేకపోవడం గమనించింది.

ఓ ప్రక్క చిన్నపిల్ల ప్రాణాపాయంతో ఉంటే చూసి తీయకపోగా, తీసిన తనను చూసి నవ్వుకుంటున్నామెను చూస్తే అర్థమయ్యింది భగవంతుడు ఆమెకు పిల్లలను ఎందుకు ఇవ్వలేదో వని!

"తల్లి మనసేమిటో గొడ్రాలికేమి తెలుస్తుంది" మనసులో అనుకుంది సావిత్రమ్మ.

ఆర్కే.రేవతి
గోదావరిఖని

## ప్రాణం ఉన్న బొమ్మ



దాదావు నాలుగునెలలుగా రమ్య విపరీతమైన జాయింట్ పెయిన్స్ వల్ల బాధపడ్తుంది. అయినా రొటీన్ తప్పదు. ఆ రోజు నిద్రలేచేసరికి భర్త టీ తాగి, పిల్లలకు బోర్నావీటా యిచ్చి కుక్కర్ స్టౌమీద పెట్టాడు. రమ్య బ్రష్ చేసుకుని వచ్చేసరికి కొడుకు కిరణ్ స్కూలుకెళ్తూ కనిపించాడు. ఇంకో పదినిమిషాల్లో భర్త సురేష్ కూడా వెళ్తాడు. రమ్య గబగబ అతనికి క్యారేజీకి కావలసిన ఏర్పాట్లు చేసి, అతను గుమ్మం దాటగానే ఒక టీ కప్పు తీసుకుని హాల్లో సోఫాలో చతికిల పడింది. అప్పటికి సింధూ తన బొమ్మల పెట్టె తెరచి హాలంతా పరచింది. రెండో క్లాసు చదువుతున్న సింధూకి స్కూలు మధ్యాహ్నం నుంచి. అందుకే తొందరలేదు. రోజూ ఉదయం గంటసేపు బొమ్మలతో ఆడుకుంటుంది.

ఆరోజు బ్యాండ్‌మేళ సెట్, పెళ్లి కూతురు, పెళ్లికొడుకు, 'పెళ్లి' ఆట పెట్టింది. చూస్తున్న రమ్య అదేంటి? ఇవాళ ఈ ఆట పెట్టావు? ఆశ్చర్యంగా అడిగింది రమ్య. ఎందుకంటే రోజు పేదరాశి పెద్దమ్మ, ఒక ముసలి అవ్వ బొమ్మను పెట్టి, చుట్టూరా చిన్న చిన్న మనుషులు లెక్కపెడుతూ, వాళ్లకి పెద్దమ్మ అన్నం వడ్డిస్తున్నట్టు ఆడేది. రోజూ చిన్న చిన్న పళ్లెంలో బియ్యం, పప్పులు పోసి ఇల్లంతా ఒక కొలిక్కి తెచ్చేది.

తల్లి అడిగిన ప్రశ్నకు సింధు బుంగ మూతి పెట్టి "మరే అన్నయ్య నిన్న పెద్దమ్మ బొమ్మను పడేశాడు. అది కాస్త రెండుముక్కలైంది." అది ప్రాణం లేని బొమ్మ కదా పారేశాను. మరి 'ప్రాణం ఉన్న బొమ్మ ఎవరో చెప్పు' అని రమ్య కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగింది సింధూ. రమ్య ఒక్కక్షణం పాటు ఆలోచనలో పడింది. వెంటనే సింధు, "ప్రాణం ఉన్న బొమ్మ అమ్మ" అంది. ఎందుకంటే వంట్లో ఎలా ఉన్నా, అందరికి అన్ని పనులు చేసి పెడ్తుంది. ఏది కావాలన్నా విసుక్కోకుండా యిస్తుంది. అంటూ కళ్లు పెద్దవిచేసి, చేతులు తిప్పకుంటూ చెబుతున్న కూతుర్ని చూసి, ఉదయం నుంచి తాను పడ్డ అలసటను మరచిపోయింది రమ్య.

ఎస్.లలిత
గోగోల్, మడ్‌గావ్,(గోవా)


# చిట్టి చిలకమ్మ

## ఈవారం చిట్టి చిలుకలు

★ సాయి మెహర్ వాణి
తల్లి తండ్రులు-విజయలక్ష్మి, ప్రసాద్ బాబు విజయవాడ



★ ఇక్కడ వున్న జామెట్రీ ఆకారాలను గుర్తించండి.






★ సుపర్ణశిత
తల్లి తండ్రులు-ప్రశాంతి, టాకయ్య
ఇంటురు, గుంటూరు జిల్లా

★ ఈ బొమ్మలో
కారట్, స్పూన్, టోపి, బేస్ చాట్ వున్నాయి ఎక్కడ వున్నాయో గమనించండి.




★ ఇక్కడ వున్న బొమ్మలను మిగతా సగాలను మీరు పూర్తిచేయండి



# దోస్త్ మేరా దోస్త్

# ఈవారం యువకుడు



పేరు-సూర్య
వయసు-28 సంవత్సరాలు
ఎత్తు-5.5
చదువు-బి.ఏ
వృత్తి-గీతలతో గిలిగింతలు పెట్టడం (కార్టూనిస్ట్)
జీవనవిధానం-డోంట్ వర్రీ బీ హేపీ

## కలం స్నేహం

పేరు- ఎం. ప్రవీణ్ కుమార్
వయసు-18 సంవత్సరాలు
చదువు- ఇంటర్
హాబీలు-కలంస్నేహం,పాటలు వినడం
చిరునామా- సన్నాఫ్ ప్రసాద్
హౌస్‌నెం.28-201
నూనేపల్లి ,నంద్యాల
కర్నూలు-518503

పేరు-వై.సలీం
వయసు-17 సంవత్సరాలు
చదువు- ఇంటర్
హాబీలు-మోడలింగ్ చేయడం
చిరునామా-
డోర్‌నెం.9-4-485
విశాలాక్షి నగర్
విశాఖపట్టణం-530043

పేరు-పిండిప్రోలు కామేశ్వరి దేవి
వయసు-11 సంవత్సరాలు
చదువు-7వతరగతి
హాబీలు-
ఆటలు, చదువు, చిత్రలేఖనం
చిరునామా-
డాటరాఫ్ పి .సుబ్బారావు
ఇంటి నెం.7-4-1-1
శేష సాయి వీధి
రామారావు పేట
కాకినాడ-53300

పేరు-పి.శ్రీనివాస రావు
చదువు- బి. ఎస్ .సి
వృత్తి -టీచర్
వయసు-28 సంవత్సరాల
హాబీలు-- కలం స్నేహం, కవితలు, పుస్తకం పఠనం
చిరునామా-పి.శ్రీనివాస రావు
డోర్‌నెం.6-3-30
దంటువారి
వీధి, కాకినాడ-533001

పేరు- ఎల్. ఎన్ శ్రీనివాస రావు
వయసు-20 సంవత్సరాల
చదువు-బి . ఏ ఫైనల్
అభిరుచులు-కలం స్నేహం, కవితలుచదవడం.
చిరునామా- ఎల్ . ఎన్ శ్రీనివాస రావు
3-109- మింది
బి.హె.చ్ పి.వి
విశాఖ పట్టణం-530012

పేరు- యస్.రాజా
వయసు-20 సంవత్సరాలు
అభిరుచులు-పుస్తక పఠనం
చిరునామా-అపియ నగర్ హౌస్
నెం.13-6-823-23-24
లంగర్ హౌస్
హైదరాబాద్-500008

పేరు- ఎస్ .శ్వేత
వయసు-18 సంవత్సరాలు
చదువు- బి. ఏ
హాబీలు-సైకాలజీ, జనరల్ నాలెడ్జి
పుస్తకాలు చదవడం
చిరునామా- డాటరాఫ్ ఎన్ .శ్రీనివాసరావు
గడియార స్తంభం వద్ద
మహలక్ష్మమ్మ చెట్టు దగ్గర
బాపట్ల(పి. ఓ)
గుంటూరు జిల్లా-522101

పేరు-కె.రవీంద్రాచారి
వయసు-16 సంవత్సరాలు
చదువు-పదవతరగతి
హాబీలు-క్రికెట్ ఆడటం, డ్రాయింగ్

పేరు-గుత్తుల శ్రీనివాస రావు
వయసు-25 సంవత్సరాలు
చదువు- ఇంటర్
.హాబీలు-జోక్సు రాయడం
చిరునామా-దొంతికుర్రు (పోస్టు)
కాట్రేని కోన మండలం
తూర్పు గోదావరి
జిల్లా-533212

**పేరు: సి.హెచ్. చిదంబర రావు**
**చదువు:బి.కాం.**
**వయసు:25 సంవత్సరాలు**
**అభిరుచులు: కలం స్నేహం, ప్రకృతి సౌందర్యారాధన**
**అడ్రస్: సి.హెచ్. చిదంబర రావు**
**డోర్ నెంబర్ 3-1-114**
**అంబాసత్రం వీధి**
**భద్రాచలం, ఖమ్మం జిల్లా**

**పేరు: పి. శంకర ప్రసాద్**
**వయసు: 21 సంవత్సరాలు**
**చదువు: బి.ఏ.**
**అభిరుచులు: కలం స్నేహం**
**అడ్రస్: పి. శంకర ప్రసాద్,**
**డోర్ నెంబర్ 5-1-12,**
**రాజు వీధి, భద్రాచలం ఖమ్మం జిల్లా.**

**పేరు: సి హెచ్. సురేంద్ర బాబు**
**వయసు: 24 సంవత్సరాలు**
**చదువు: బి.ఏ.**
**హాబీలు: కలం స్నేహం, పాటలు**
**అడ్రస్: సి హెచ్. సురేంద్ర బాబు**
**మెయిన్ బజారు కోవూరు-524137.**


# వాస్తుజ్యోతి

వాస్తువిద్వాన్ దంతూరి పండరినాథ్


## దుకాణాల్లో వాస్తు

దుకాణం కోసం ఏదయినా హాలును గాని, స్థలాన్ని గాని తీసుకునే ముందు జాగ్రత్త పడటం వల్ల అనేక ఇబ్బందుల నుంచి తప్పించుకోవచ్చు.

దుకాణం చతురస్రాకారంగా గాని, దీర్ఘచతురస్రాకారంగా గాని వుండేట్లు చూసి తీసుకోవాలి. ఈశాన్యాం మూలలో తూర్పు ఈశాన్యం గాని, వుత్తర ఈశాన్యాంగాని పెరిగి వుంటే మంచిది.





**ఉత్తర ఈశాన్యం పెరిగిన దుకాణం.**





**తూర్పు ఈశాన్యం పెరిగిన స్థలం.**


వాయువ్యం 90 డిగ్రీలు వుండి వుత్తర ఈశాన్యం పెరిగిన స్థలం, దుకాణం.




ఆగ్నేయం 90 డిగ్రీలు వుండి తూర్పు ఈశాన్యం పెరిగిన స్థలం, దుకాణం.




ఉత్తర ఈశాన్యం పెరిగే పక్షంలో ఈ వాయువ్యం సరిగా 90 డిగ్రీలుంటే అతి శ్రేష్ఠమైనది. అలాగే తూర్పు ఈశాన్యం పెరిగిన పక్షంలో ఆగ్నేయం 90 డిగ్రీలో ఉంటే కూడా అతిశ్రేష్ఠమైనది. ఈశాన్యము తప్ప వేరే ఏ మూలలూ పెరగకుండా వుంటే స్థలాన్ని లేదా హాలును దుకాణం కోసం తీసుకోవచ్చు.




దుకాణానికి వున్న నాలుగు భుజాలు నాలుగు దిక్కులకు అమరేలా వుండాలి. దుకాణ మూలలు దిక్కులను చూస్తున్నట్లు వుండకూడదు.

సెంటిమెంట్ లేని వాడు మనిషే కాదు. సినీ రంగంలో ఈ సెంటిమెంట్‌కి విశేష ప్రాముఖ్యం వుంటుంది. 'సిరిసిరిమువ్వ' తర్వాత కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించిన (ఒకటో అరా తప్ప) చిత్రాల టైటిల్సన్నీ 'ఎస్' తోనే ప్రారంభమయ్యాయి. నవ దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు కూడా ఈ సెంటిమెంటునే ఫాలో అవుతున్నట్టుంది. ఆయన తొలిసారి దర్శకత్వం వహించిన చిత్రం పేరు 'శుభాకాంక్షలు'. ఆతర్వాత ఆయన దర్శకత్వం వహించిన చిత్రాల పేర్లు 'సుస్వాగతం', సూర్యవంశం' తొలి అక్షరాలు ఆంగ్లంలో చూస్తే ఎస్‌తోనే స్టార్టయ్యాయి కదా! ఇప్పుడాయన డైరెక్షన్‌లో సెట్స్‌పై వున్న చిత్రం పేరు 'సుప్రభాతం'. దీన్ని యాదృచ్ఛికమనాలా? లేక సెంటిమెంట్ అనాలా?.



ఫీలవుతున్నారు.

గోతిలో నుంచి,. ఆ పిల్లవాడి చేయి కన్పిస్తోంది.

"పైకి లాగండి సార్!" అని అరుస్తున్నాడు లోపలి నుంచి. కాని అది పైకి విన్పించడం, లేదు!.

అక్కడున్న వాళ్ళలో ఒక పెద్దాయన, పాపం! సాయపడదామని ముందుకు వెళ్ళాడు కానీ, లోపలి నుంచి పైకి కన్పిస్తున్న ఆ చేతి మీద మురికినీ రక్త సిక్తమైవున్న పుళ్ళనీ చూసి జుగుప్సతో వెనక్కి మళ్ళాడు తనకెందుకొచ్చిందిలే అని.

"అవేమి గజ్జి కురుపులూ,., చర్మ వ్యాధులూ కావండీ!, కాస్త పైకి లాగండి ప్లీజ్!" అభ్యర్ధిస్తున్నట్టుగా అడిగింది ఆమె ఆ పెద్దాయనను..

అప్పటి వరకూ, ఆరంధ్రంలోకి చూస్తూ వున్న జనం ఇప్పడా అమ్మాయిని చూసి గుటకలు మింగే కార్యక్రమంలో సీరియస్‌గా తలమునకలైపోయారు.

సరిగ్గా అప్పుడే–

అక్కడొక యువకుడు ప్రత్యక్షమయ్యాడు.

బ్రౌన్ కలర్ పాంట్ మీద తెల్లని ఫుల్‌స్లీవ్స్ షర్ట్ టక్ చేసుకొని, కొత్తగా అప్పుడే అన్ ప్యాక్ చేసిన జాన్సన్ బేబీ పౌడర్ టిన్ లా వున్నాడతను– స్పిక్ అండ్ స్పాన్‌గా.

తన దుస్తులు పాడై పోతాయేమోనని ఆలోచించలేదతడు!.

ఆ 'మాన్‌హోల్' లోపల పడిపోయిన కుర్రాడి చేతికి వున్న పుళ్ళను గానీ. ఆ మురికిని గానీ పట్టించుకోకుండా గభాల్న తన చేతిని అందించి మెల్లగా పైకి లాగాడు.

నాలుగు క్షణాల తర్వాత ఆ కుర్రాడు బయట పడ్డాడు.

"ఏం బాబూ! ఎక్కడైనా దెబ్బలు తగిలాయా?" ఆ యువకుడు అడుగుతున్నాడు.

అప్పుడు చూసింది ఆమె. అతని వైపు నిశితంగా.!!

xxxxxxx

అప్పుడు రాత్రి తొమ్మిదిన్నర గంటలయింది.

గులాబీ రంగు టు–పీస్ నైటీలో వుంది ఆమె.

తెల్ల కాగితం మీద, ముత్యాల్లాంటి అక్షరాల్ని కురిపిస్తున్నాయి ఆమె చేతి వేళ్ళు.

"డాడీ.

ఈ రోజు మొట్టమొదటి జీతం అందుకున్నాను.. పన్నెండు వేల ఎనిమిది వందల ముప్ఫయ్ రెండు రూపాయిలు. షాపింగ్‌కి వెళ్ళి మీ కోసం రెండు రెడీమేడ్ షర్టులు కొన్నాను. స్కై బ్లూ కలర్‌ది ఒకటి,. క్రీమ్ కలర్‌ది ఒకటి.. మీకవి చాలా బాగుంటాయి. రేపు పార్శిల్‌లో పంపుతున్నాను. బ్యాంక్ వాళ్ళ క్వార్టర్స్ బాగానే వున్నాయి. కానీ వంట చేసుకోవడం ఇబ్బందే!. అందుకే బ్యాంక్‌కి దగ్గర్లో వర్కింగ్ వుమెన్ హాస్టల్ ఏదైనా వుంటే అక్కడికి మారిపోదామనుకుంటున్నాను.

ఆఫీసులో నేను రిపోర్ట్ చేసిన నా పై అధికారి చాలా మంచాయన. పేరు చంద్రమౌళి. కాకపోతే ఎప్పుడూ పాన్ నవులుతుంటారు.. అదొక్కటే నాకు అసౌకర్యం. నాగురించి మీరేమీ దిగులు చెందనవసరం లేదు. నాకిక్కడ బానే వుంది. నా కేడర్‌లో మరో ఇద్దరు స్త్రీలు వున్నారు.. కానీ వాళ్ళిద్దరికీ ఒకే వూరు కావడంతో ఎంచక్కా ఇళ్ళ దగ్గర నుంచే వస్తూ వుంటారు. వాళ్ళలో ఒకామెకు కెనెటిక్ హోండా వుంది. ఆమె కూడా నాలానే డైరెక్ట్ రిక్రూట్ ఆఫీసర్. నాకు చాలా సీనియర్. మంచిది. పేరు పులకిత. బావుంది కదూ పేరు!. నిన్న మొన్నటి వరకూ కాలేజిలో వుండి వచ్చిన నాకు ఈ ఆఫీసు వాతావరణం ఇంకా పూర్తిగా అలవాటు పడడానికి ఇంకొంచెం టైమ్ పద్తుందేమో!. మీ ఆరోగ్యం బావుందా! బీ.పీ. మెడిసిన్స్ వాడుతున్నారా? పనిమనిషి క్రమం తప్పకుండా రోజూ వస్తోందా? స్ట్రెస్ మేనేజిమెంట్ అంటూ దానికొక గంభీరమైన నామకరణం చేసి డ్రింక్స్ జోలికెళ్ళకండి. షర్టులు ఎలా వున్నాయో తెలియజేయండి అందగానే.

– మీ కూతురు
మౌన.

ఉద్యోగ రీత్యా విశాఖలో వుంటున్న తండ్రికి జాబు వ్రాయడం పూర్తి చేసి బెడ్ మీద వెల్లకిలా పడుకుంది మౌన.

చెదిరిన నైటీ లోంచి తొంగి చూస్తున్న ఆమె పాదాలు మామిడి చిగురుల్లా లేతగా, టెండర్‌గా మెరుస్తున్నాయి ట్యూబ్ లైట్ వెలుగు పడి. ట్ వెలుగు పడి.

లైటార్పి నిద్రకుపక్రమిస్తూ కనులు మూసుకుంది.

ఆరోజున బజారులో డ్రెయిన్ హోల్‌లో పడిపోయిన ఆ చిన్ని కుర్రాడిని రక్షించిన ఆ 'పెద్ద కుర్రాడు'– మూసిన ఆ కనురెప్పల తలుపుల్నీ, మనసులో గడియవేసిన తలపుల్నీ తట్టసాగాడు.

xxxxxxxxxxxxx

రెస్టారెంట్లో, పైన గోడ మీద అమర్చిన టి.వి. తెర మీద వస్తున్న స్టార్ ప్రోగ్రామ్ మీద లేదు ఆ పిల్లవాడి దృష్టి.

ఎదురుగా వున్న భోజనం ప్లేటు మీద వుంది.

భయంగా, సంశయంగా చూశాడు పక్కనున్న ఉత్తేజ్ వైపు.

మురుగు గోతిలో పడిపోయిన తనను పైకి లాగి రక్షించడమే కాకుండా అన్నలా ఇలా అన్నం పెట్టిస్తున్న ఉత్తేజ్‌ని కృతజ్ఞతలు నిండిన కనులతో చూస్తున్నాడర.

"తిను" అన్నాడు ఉత్తేజ్ ఆ పిల్లవాడి భుజం తట్టి.

నిండుగా వడ్డించిన ఆ పళ్ళెంలోని పదార్థాల్ని చూస్తుంటే కడుపులో ఆకలి మరింత అధికమౌతునట్టుంది. ఆత్రంగా అన్నంలో కూరలు కలిపి తినసాగాడు.

కొద్ది సేపటి తర్వాత ఉత్తేజ్ అడిగాడు.

"ఇప్పుడు చెప్పు నీ పేరేంటి?".

"సిమ్మాద్రి సార్".

"మెల్లగా తిను ఫర్లేదు.. ఈ వూరేనా?"

కాదన్నట్టు తల వూపాడు. అన్నంలో సాంబారు కలుపుతూ చెప్పాడు

—సశేషం

లినట్టుగా అబ్బురపడి చూస్తున్నారు ఆ షాపులోని కష్టమర్లూ సేల్స్‌మన్లూ తదితరులు!.

ఆమె సరాసరి పురుషుల రెడీమేడ్ విభాగానికి వెళ్ళింది

*కాశ్మీరు లోయలోని ఓ మంచు కొండ గుండెల్లో కోటి మతాబాలు దట్టించి, శక్తిమంతమైన ఎక్స్‌ప్లోజివ్స్‌తో బ్లాస్ట్ చేస్తే వెలువడే వెలుగు విస్ఫోటనం ఆ షోరూమ్‌నంతా ఆవరించినట్టుగా వుంది ఆమె వచ్చాక అక్కడ!.*

*వేయి చందమామల వెన్నెల, గెలల్ని కొని ఒకే చోట పోత పోసినట్టుగా మిరుమిట్లు గొల్పుతోందా అమ్మాయి. షో కేసుల్లో ధగధగలాడే పట్టు చీర కట్టిన 36–24–36 కొలతల్లో తయారు చేసిన 'అమ్మాయి మోడల్ సైతం ఆ యువతి సౌష్టవాన్ని, ఒంపు సొంపులు తిరిగిన శరీరాన్ని చూసి న్యూనతా భావంతో తల వాల్చేస్తున్నట్టుంది.. అద్దాల తలువుల చాటున భద్రంగా దాచిన ప్రతి డ్రెస్ మెటీరియల్ తనను వరిస్తుందిలే అని ఆశావాదంతో చూస్తున్నాయి.*

" ఈ రెండు షర్టులూ ప్యాక్ చేయండి" చెప్పిందా యువతి.

విదేశాల్లోని కొన్ని కూల్ డ్రింక్స్ కంపెనీ వాళ్ళు ఉపయోగించే ఓ ఖరీదైన పదార్థం పేరు 'అస్పర్టేమ్'!. అది ఒక స్వీటెనర్.. చక్కెరకు కొన్ని వేల రెట్ల తీయదనాన్ని కలిగి వుంటుందది. అలాంటి పదార్థాన్ని ఉత్పత్తి చేసేది ఆయువతి స్వరం మంచేనేమో అన్నట్టుగా మైమరపుగా విన్నాడు ఆ సేల్స్‌మేన్!.

అసలు ఆడపిల్ల గొంతు ధ్వనిలో అంత తీయదనం వుంటుందన్న నిజం అప్పుడే తెలిసి వచ్చిన విస్మయం కనిపిస్తోందతని చూపులో!.

క్యాష్ కౌంటర్లో డబ్బు చెల్లించి ఆ షర్టులు ప్యాక్ చేసిన క్యారీ బ్యాగ్‌ని చేత్తో పట్టుకుని బయటికి నడిచిందామె.

పండు వెన్నల కాస్తున్న పున్నమి చంద్రుడు వున్నట్టుండి ఓ మేఘమాలిక చాటుకు తప్పుకుంటున్నట్టుగా అయిపోయింది ఆ షాపు ఆమె నిష్క్రమణతో!.

షాపు నుంచి బయటికి వచ్చి కొంత దూరం ముందుకు వెళ్ళింది ఆమె.

తొమ్మిది, పదేళ్ళ వయసుండే ఓ చిన్న పిల్లాడు " ఆకలేస్తుందమ్మగారూ! పావలా ధర్మం చేయండి! టీ తాగుతాను" అంటూ ఆమె వెనుకబడ్డాడు.

ఒసారి ఆ కుర్రాడి వంక చూసింది ఆమె.

నల్లగా, బలహీనంగా ముఖానికి కుడివైపున ఏదో మచ్చతో వికృతంగా వున్నాడు.

ఒంటిమీద చిరిగిన చొక్కా, నిక్కరూ మురికి పట్టి వున్నాయి. తైల సంస్కారం లేని జుత్తు దుమ్మూ, ధూళితో అసహ్యంగా వుంది.

పర్సు తెరిచి చేతికి దొరికిన నాణేన్ని తీసింది ఆమె!.

అది రెండు రూపాయిల నాణెం.

అంతకన్నా తక్కువ ది వుందేమోనని ఆమె మళ్ళీ పర్సులో చేయి పెట్టి వెదకలేదు. ఆ రెండు రూపాయిల నాణేన్నే ఆ పిల్లాడి చేతిలో పెట్టేసింది.

అప్పుడు కన్పించిందామెకు.

ఆ కుర్రాడి అరచేతుల మీదంతా రక్తం కారుతున్న పుళ్ళు. చర్మం చిట్లి పోయింది కొన్ని వేళ్ళ మీద.

జాలితో పాటు జుగుప్సగా కూడా అన్పించిందామెకు.

'చేతులకేమైంది'? తనకెందుకులే అని వెళ్ళిపోయేదల్లా అనుకోకుండా అడిగేసింది.

ఒక్క క్షణం ఆమె వంక ఎగాదిగా చూసి చెప్పాడు ఆ కుర్రాడు.

"నేనసలు, ఇక్కడ ఫ్యాక్టరీలో పనికెళతానమ్మగారూ! మొన్నొక రోజు పనికి కాస్తంత ఆలస్యంగా వెళ్ళాను. మా యజమానికి కోపమొచ్చి, అక్కడ కాల్చిన ఇనుప కమ్మీ ఒకటుంటే, చేయి దాని మీద పెట్టి నొక్కేశాడు నాచేతిని మళ్ళీ ఎప్పుడూ లేటుగా రావొద్దని! అందుకనే ఇయ్యాలే ఇలా అడుక్కుంటున్నాను ఆకలికి ఆగలేక!".

తన చేతి వేళ్ళ మీద ఆ పుళ్ళు ఎలా ఏర్పడ్డాయో తెలియజెప్పాలన్నదాని కంటే, తనొక యాచకుడు కాదనీ, వెళ్ళలేని పరిస్థితిలో ఆకలి బాధనణుచుకోలేక అడుక్కుంటున్నాను అన్న విషయాన్నే ఆమెకు తెలియజేయాలన్న అతని ఉద్దేశాన్ని అర్థం చేసుకుంది.

ఆమె గుండె కలుక్కు మన్నది.

పర్సు లోంచి ఐదు రూపాయిల నోటు తీసి కుర్రాడికిచ్చి గబగబా అక్కడి నుంచి కదలిపోయింది.

అలా నాలుగడుగులు వేసిందో లేదో కెవ్వుమన్న కేక వినిపించి వెనక్కి తిరిగి చూసింది

ఆ బాలుడు అక్కడ కనపడలేదు.

చుట్టుపక్కల వున్న జనం గుమికూడారు అక్కడ.

ఆమె కూడా 'ఏమైంది?' అనుకుంటూ వెనక్కు వచ్చి జనాన్ని తోసుకొని ముందుకు వెళ్ళి చూసింది.

'మేన్‌హోల్' మీది మూత పక్కకు జరిగినట్టు తెలుస్తోంది

"కుర్రాడు అందులో పడిపోయాడు".

"ఎవరి కుర్రాడు?"

"ఎవడో అడుక్కునే వాడు".

"హమ్మయ్య! అంతే కదా!"

అడుక్కుతినే వాడైతే వాడు మనిషి కాదన్నట్టు! దేశానికేం నష్టం లేదన్నట్టు!! వాళ్ళ మొహాల్లో 'రిలీఫ్'.

"హమ్మయ్య! అంతే కదా!"

అడుక్కు తినే వాడే గదా అని తెలిసి కొందరు తిరిగి వెళ్ళి పోతున్నారు. కొందరైతే దాన్లోపడి ప్రాణ భయంతో అరుస్తున్న ఆ పిల్లాడి ఆక్రందనల్ని చోద్యం చూస్తున్నట్టుగా నిలబడి ఏదో 'థ్రిల్లు'



## రంభ రెమ్యూనరేషన్ ఎంత?

ఆడదాని వయను, మగవాడి జీతం అడక్కూడదన్న నానుడిని ఇప్పుడు 'న్యూ'నుడిగా మార్చాల్సిన అవసరం వుంది. 'సినిమా కథను, సినీ తారల పారితోషికాన్ని అడక్కూడదు' అని మార్చి చదువుకుంటే సరిపోతుంది. తారల పారితోషికం గురించి వారి అభిమానులకు బోలెడంత ఆసక్తి వుంటుంది. అయితే సరైన సమాచారం మాత్రం లభ్యం కాదు. అభిమానుల ఆసక్తిని కొంతమేరకు పత్రికలే తీరుస్తుంటాయి. అందాల ప్రదర్శనకు వెనుకా ముందాడని రమ్యతార రంభ పారితోషికం అక్షరాలా పాతి లక్షలని హిందీ, తమిళ పత్రికలు రాస్తున్నాయి. 'జుద్వా' హిట్‌తో ఆమె ఇప్పుడు హిందీలో బిజీ బిజీ. దివ్యభారతి పోలికలు వుండడం రంభకు ప్లస్ పాయింట్ కావొచ్చు.


CASH

రెండవ వారం

# మృత్యు సంకేతం

## గుమ్మడి రవీంద్రనాథ్

"నేను రైల్వే టేసన్లో పూలమ్ముకుని బతికే దాన్ని. పొద్దుట టేసన్లో.. నాలుగో నంబర్ ప్లాట్‌ఫారం మీద పూల మాల కడతా కూసునుంటే ఎవురో ఒకాయన ఈ బుట్టతో వచ్చి నా దగ్గర నిలబడ్డాడు. కాసేపయ్యాక 'కాస్త చూస్తుండమ్మా!' అని నాతో సెప్పి ఎటో ఎల్లాడు.. ఎల్లినోడు ఎంతకీ రాలేదు ఆబుట్టలో యాపిల్ పళ్ళున్నాయేమో అనిపించింది నాకు. నన్ను చూస్తుండమని సెప్పి ఎల్లినాయన ఎంతసేపైనా రాకపోయేసరికి దాన్ని నెత్తిమీద పెట్టుకుని బయటికి వచ్చేశాను. ఇంటికి తీసుకెళదామని ఆటో ఎక్కి రోడ్ మీద ఎల్తూ, అసలా బుట్టలో వున్నయి పళ్ళా? లేక ఇంకేవన్నానా? అని సూడాలని దాని మూతికి కట్టిన తాడు ఊడదీశాను. దాని మీద కప్పిన గోనె సంచి పైకి తీశాను కొద్దిగా. అంతే. అందులో చిన్న చిన్న మైనపు సంచుల్లో పెట్టి కుట్టేసిన వాటిని సూట్టంతోనే నా గుండెలాగిపోయినంత పనైంది. నాకు స్పృహ తప్పింది. ఆటో కుదుపులకి ఆ బుట్ట పక్కకి ఒరిగినట్టుంది. లోమలి మైనపు సంచులు లాంటివి జారి రోడ్డు మీద పడినట్టున్నాయి. దేవుడి మీద ప్రమాణం చేసి సెబుతున్నా సారూ! ఇంతకు మించి నాకింకేమీ తెలీదు, నన్నిడిచి పెట్టేయండి బాబూ!"

ఆమె చెప్పిన దాంట్లో నమ్మకూడనిది,, అనుమానించవలసిందీ ఏదీ లేనట్టే అనిపించింది మౌర్యకు.

"ఒదిలిపెడతాలే! ముందు ఆ టీ తాగు! పర్లేదు" అన్నాడు.

ప్రతి చిన్నదానికి లాఠీలు, టార్చర్లూ, విచక్షణారహితంగా వాడేసే సంస్కృతికి స్వస్థి పలికి నిందితుడు లేదా అనుమానితుడిలో 'మానసిక ఒత్తిడి' తెచ్చి కూడా వాళ్ళ చేత నేర్పుగా నిజం చెప్పించవచ్చున్న కొత్త పద్ధతిలో నమ్మకం వున్న వ్యక్తి అతడు.

జైళ్ళూ, పోలీసు స్టేషన్లూ అంటే 'మానవ హక్కుల ఉల్లంఘనా కేంద్రాలు' కావనీ నేరస్తుడిలోని నేర ప్రవృత్తిని పారద్రోలి అతడిలో ఓ మార్పు తీసుకురావడం కోసం కృషి చేసే సంస్కరణాలయాలుగా మారాలని భావించే మౌర్యకు తెలుసు ఏ క్రిమినల్‌కు ఎలాంటి 'పంథా'ను అవలంబించాలో!.

సునిశితంగా జడ్జి చేయగల పదునైన మెదడున్న పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ అతడు.

పార్వతమ్మ మోసుకొచ్చిన వెదురు బుట్టలో దాచిన - ముక్కలుగా నరకబడ్డ మానవ శరీర ఖండాల్ని ఫోరెన్సిక్ లాబ్‌లో ప్రిజర్వేటివ్స్ ద్వారా భద్రపరిచే పనికి ఉద్యుక్తుడయ్యాడు మౌర్య!!!.

xxxxxxxxx

సౌరభ క్లాత్ షోరూమ్.

నగరంలోని అతి పెద్ద వస్త్ర దుకాణాల్లో అది ఒకటి.

నెమలి కంఠం రంగు పట్టు వున్న చీర ధరించిన ఓ యువతి ఆ షాపులోకి ప్రవేశించింది.

అద్దాల కౌంటరు వెనుక కూర్చున్న క్యాషియర్ చూపులు - కొన్ని క్షణాల సేపు ఆమె వైపే ఫ్రీజ్ అయిపోయాయి.

నడిరేయి సమయాన చిమ్మ చీకటిలో, గోరువెచ్చని సూర్య కిరణమొకటి హటాత్తుగా బయల్వెడ



చిన ఘనుడితడు.. ఆపై 13 సిక్సర్లతో రవి శాస్త్రి (భారత్), మాజిద్ ఖాన్ (పాకిస్తాన్) హ పేజ్ (ఇంగ్లండ్),, గార్డెన్ గ్రీనిడ్జ్ (వెస్టిండీస్) లు రెండవ స్థానంలో నిలిచారు. పైవారిలో గ్రీనిడ్జ్ ఈ ఫీట్‌ను రెండు సార్లు సాధించడం విశేషం. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ ఇయాన్ బోథాం 12 సిక్సర్లు ఒకమారు, 10 సిక్సర్లు మూడుమార్లు, 9 సిక్సర్లు ఒకసారి కొట్టాడు. ఇంతే కాకుండా కౌంటీ క్రికెట్‌లో సోమర్‌సెట్ తరఫున ఆడుతూ 1985లో ఒకే సీజన్‌లో 80 సిక్సర్లతో రికార్డు నెలకొల్పి 'సిక్సర్ల వీరుడు'గా పేరు పొందాడు.

విఖ్యాత వెస్టిండీస్ ఆల్ రౌండర్ సర్ గారిఫీల్డ్ సోబర్స్ 1968లో ఇంగ్లండ్‌లో గ్లామోర్గాన్ – నాట్ జట్ల మధ్య మ్యాచ్‌లో ఎం.ఏ. నాష్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లోని ఆరు బంతులను సిక్సర్లుగా తరలించి ఓ అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. కాగా 1984– 85 సీజన్ ముంబయ్–బరోడా రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో బరోడా బౌలరు తిలక్‌రాజ్ బౌలింగ్‌లో నాటి ఆల్ రౌండరు, నేటి కామెంటేటరు రవి శాస్త్రి ఒకే ఓవర్‌లో ఆరు బంతులను సిక్సర్లుగా మలచి ప్రపంచ రికార్డును సమం చేశాడు. సోబర్స్ సరసన గిన్నీస్ బుక్‌లో స్థానం పొందాడు. 1982–83 లో అమృతసర్‌లో వివియన్ రిచర్డ్స్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో 4 సిక్సర్లు కొట్టి దేశీయ క్రికెట్‌లో రెండవ స్థానంలో నిలిచాడు యశ్‌పాల్ శర్మ.

ఇక 1990–91 సీజన్‌లో ఇంగ్లండ్‌తో లార్డ్స్ టెస్ట్‌లో భారత్‌ను 'ఫాలో ఆన్' గండం నుంచి కాపాడేందుకు అలనాటి ఆల్‌రౌండర్ కపిల్ దేవ్ ఒకే ఓవర్‌లోని ఆఖరి నాలుగు బంతులను వరుసగా సిక్సర్లు బాది నెలకొలిపిన రికార్డు సిక్సర్ల చరిత్రలో అపూర్వం.




'ఇన్‌స్టెంట్ క్రికెట్'గా పేరు పొందిన వన్‌డే క్రికెట్‌లో ఓ మ్యాచ్‌లో అత్యధికంగా 11 సిక్సర్లు సనత్ జయసూరియ నెలకొల్పిన విశ్వ రికార్డ్‌ను ఆపై కాలంలో పాకిస్తాన్‌కన చెందిన షాహిద్ అఫ్రీదీ సమానం చేశాడు. కాగా ఇటీవల కాలంలో క్రికెట్ బోర్డులు, స్పాన్సర్ సంస్థలు వన్‌డే మ్యాచ్‌లలో ఓ సిరీస్ లేక ఓ టోర్నీలోనో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగానికి ప్రత్యేక 'నజరానా'లు అందజేస్తూ సిక్సర్ల వీరులను ప్రోత్సహిస్తున్నాయి.

మన దేశానికి చెందినంత వరకూ అప్పడెప్పుడో 1926–27లో ముంబయిలో హిదూస్–ఎం.సి.సి. మ్యాచ్‌లో 11 సిక్సర్లు సాధించిన భారత క్రికెట్ పితామహుడు సి.కె నాయుడును 'సిక్సర్ కింగ్' గా, 6 సిక్సర్లతో ప్రపంచ రికార్డును సమం చేసిన రవి శాస్త్రిని 'సిక్సర్ స్పెషలిస్టు' గా సంబోధిస్తుంటే, నవజోత్ సింగ్ సిద్ధూ పేరు 'సిక్సర్ల సిద్ధూ' గా స్థిరపడింది. ఇక ఇటీవల షార్జాలో జరిగిన కోకకోలా కప్ టోర్నీలో సచిన్ టెండూల్కర్ షేన్ వార్న్ బౌలింగ్‌లో ఎలా చెలరేగి సిక్సర్లు కొట్టిందీ తెలిసిందే!

–పి. కుమార్ శేఖర్

"టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన ఘనత పాకిస్తాన్ ఆల్ రౌండర్ వసీం అక్రమ్‌కే దక్కింది.

జింబాబ్వేతో జరిగిన ఒక టెస్టు మ్యాచ్‌లో 12 సిక్సర్లతో 250 పరుగులు సాధించడం విశేషం."

# ఉయ్ వాంట్

# సిక్సర్! సిక్సర్!!



క్రికెట్ క్రీడాభిమానులకు ఫోర్లు, సిక్సర్లు అంటే యమ మోజు, భలే క్రేజు. బ్యాట్స్‌మేన్ సింగిల్స్, డబుల్స్‌తో సెంచరీ కొట్టినా వారు ఆనందించరు. అభిమానించరు. ఏభై పరుగులు సాధిస్తే అందులో ఐదారు ఫోర్లు, రెండు మూడు సిక్సర్లు వుంటే అభిమానులకి మజాగా వుంటుంది. అలాంటి బ్యాట్స్‌మేన్‌ని వారు 'ఉయ్ వాంట్ సిక్సర్', 'ఉయ్ వాంట్ సిక్సర్' అంటూ ఉత్సాహాన్నిచ్చి ఉత్తేజపరు స్తారు.



బంతి బౌండరీ లైను దాటితే దాన్ని 'ఫోర్' అంటారు. బంతి నేలను తాకకుండా ఆకాశ మార్గంలో బౌండరీ లైను దాటడాన్ని 'సిక్సర్' అంటారు. ఫాస్ట్ బౌలింగ్‌లో హుక్, పుల్, డ్రైవ్ షాట్ల ద్వారా, స్పిన్ బౌలింగ్‌లో 'లాఫ్టెడ్' షాట్ల ద్వారానూ సాధారణంగా బంతిని 'సిక్సర్'గా తరలిస్తారు. చూపరులకు ఆనందానుభూతిని కలిగించే సిక్సర్ గతి తప్పితే బ్యాట్స్‌మేన్ వికెట్ సమర్పించుకొని పెవిలియన్‌కి మళ్ళాల్సి వుంటుంది. తగు బలంతో బ్యాట్‌ను ఝుళిపించకపోయినా, బ్యాట్ సరిగ్గా బంతికి కనెక్ట్ కాకపోయినా ఆ షాట్ 'క్యాచ్ అవుట్'కి దారితీస్తుంది.

టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన ఘనత పాకిస్తాన్ ఆల్‌రౌండర్ వసీం అక్రమ్‌కు దక్కింది. ఇతడు 1996–97 సీజన్ సందర్భంగా స్వదేశంలో జింబాబ్వేతో జరిగిన ఒక టెస్ట్‌మ్యాచ్‌లో 12 సిక్సర్లతో 250 పరుగులు సాధించడం విశేషం. ఇంగ్లండ్‌కు చెందిన వాలీ హమాండ్ 1932–33లో న్యూజిలెండ్‌తో 'ఆక్లండ్'లో జరిగిన మ్యాచ్‌లో 10 సిక్సర్లు కొట్టి 336 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇది రెండవ పెద్ద రికార్డు. మన దేశానికి చెందిన రికార్డులు చూస్తే...లక్నోలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 8 సిక్సర్లతో 124 పరుగులు సాధించిన నవజ్యోత్ సింగ్ సిద్ధూ, 1986–87 ముంబాయ్ టెస్ట్‌లో ఆస్ట్రేలియాపై 6 సిక్సర్లతో 164 పరుగులు చేసిన రవి శాస్త్రి వరుసగా ఒకటి, రెండు స్థానాలలో నిలిచారు.

అంతర్జాతీయ స్థాయిలో చూస్తే సిద్ధూ రికార్డు మూడవది.

ఒక ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన రికార్డు జె.ఆర్.రీడ్ (న్యూజిలెండ్) పేరిట నమోదయింది. 19 62–63 లో వెల్లింగ్టన్‌లో నార్తర్న్ డిస్ట్రిక్ట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో 15 సిక్సర్లతో 296 పరుగులు సాధిం

# సొగసు సోయగాలు

## ప్రశ్నలు - జవాబులు

కవిత, చీరాల

నాకు బ్రెస్ట్ మీద విపరీతంగా హైర్స్ వున్నాయి. ఈ హైర్ పర్మినెంట్‌గా పోవాలి అంటే ఏమి చేయాలి. ఇంకా నా మరో స్నేహితురాలు మీ దగ్గర రిమోట్రావేన్ చేయించుకుంది. మంచి ఫలితాలతో హైర్ మొత్తం పోయింది. అయితే వేరే, వేరే మేగజైన్లలో రిమోట్రావేన్ పద్ధతి కాకుండా వేరే పద్ధతి వచ్చింది అని చదివాను. ఏది మంచిదంటారు

జ. కవిత గారూ. మీ స్నేహితురాలికి మంచి ఫలితాలతో హైర్ గ్రోత్ తగ్గింది అని మీరు తెలుసుకన్నారు కదా. ఎన్ని డిఫరెండ్ పద్ధతులున్నా ఓరియంటల్‌గా రిజల్ట్స్ ఒక్కటే. ఈ రిమోట్రావేన్ పద్ధతినే వేరే వేరే పేర్లతో పిలుస్తున్నారు. మా దగ్గర పర్మినెంట్ హెయిర్ క్యూర్ కోసం జర్మన్ హై టెక్నాలజీ మిషన్స్, యుఎస్ఎ మిషన్స్ వున్నాయి. ఈ మిషన్స్ వంద శాతం ఫలితాలతో ఎంతో మంది ఉపకారాన్ని మారగొన్నాయి. ఏది మంచిది అని తెలుసు కోవడానికి అంటే మీరు పర్సనల్‌గా వచ్చి మా బ్రాంచీలలో మా కన్సల్టెంట్‌ని కలిసి తెలుసుకోవచ్చు

గోవింద్, కర్నూలు

మా అమ్మ, నాన్న అన్నయ్య అందరూ చాలా హైట్ వుంటారు. నేను మాత్రం చలా పొట్టిగా వుంటాను. నా హైట్ 5.2. నా వయసు 19 సంవత్సరాలు. నేను కనీసం మరో మూడు అంగుళాలు అయినా పెరగాలని ఆశ పడుతున్నా. అందుకే మీ ప్రకటన చూసి ఈ లెటర్ రాస్తున్నాను. మీ హైట్ పెరుగుదల కోసం కొన్ని వివరాలు చెప్పండి

జ. మా దగ్గర హై టెక్నాలజీ మిషన్స్‌తో చికిత్స ఇస్తాము. ఇది పూర్తిగా నాన్ సర్జికల్ చికిత్స. ఈ మిషనరీ ద్వారా 2 నుండి 3 అంగుళాలు వరకూ గ్యారంటీ ఇవ్వబడుతుంది. ఇంకా మీకు వివరాలు కావాలంటే మీకు దగ్గరల్లో మా బ్రాంచ్‌లో కలవచ్చు.

3. రవీనా, హైదరాబాద్

నా ముఖం బాగుంటుంది కానీ రుతుస్రావ సమయంలో మొటిమలు విపరీతంగా వచ్చి అవి గిచ్చితే మచ్చలు పడి పోతున్నాయి. ముఖం అంతా ఆయిలీగా తయారయి నల్లగా, జిడ్డుగా ఈ మధ్య ఎందుకో ఇలా మాడిపోయింది. నేను సొగసు- సోయగాలు చదువుతూ వుంటాను. మొటిమలు వుండే వారికి మా దగ్గర చికిత్స వుది. గ్యారంటీగా కొన్ని సిట్టింగులలో తగ్గిపోవడమే కాక మచ్చలు పోయి ముఖంలో వర్ఛస్సు వస్తుందన్న మీ ప్రకటన చదివాను. కాబట్టి నా అని సమస్యలు మీ క్లినిక్‌లో పరిష్కరించుకోవచ్చు కదా.

జ. అవును మీకు వుండే అన్ని సమస్యలు మేము పరిష్కరిస్తాము. మీరు నిరభ్యంతరంగా మొటిమల చికిత్స తీసుకుని మీ ఫేస్‌లో వుండే ఆయిలీనెస్ తగ్గించుకుని, వైటనింగ్ ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు ముఖానికి వర్ఛస్సు, తేజస్సు కూడా పెరుగుతుంది. మీకు సమస్య ఇప్పుడే ప్రారంభం అయింది కనుకే వెంటనే ట్రీట్‌మెంట్ తీసుకోవడం మంచిది.

సునీల్, కెపిహెచ్‌బి

నా వయసు 22 సంవత్సరాలు. బరువు 79 కెజీలు. పొట్ట ముందుకు వచ్చి కడుపుతో వున్న మహిళలా వుంటాను. ఈ మధ్య తిండికూడా తినడం మానేశాను. అయినా నా బరువు కొంచెం కూడా తగ్గట్లేదు.

జ. మీరు పూర్తిగా తిండి మానేస్తే తగ్గిపోతారని ఎలా అనుకున్నారు. బరువు తగ్గరు. ఇంకా ఎసిడిటీ వస్తుంది. అప్పుడు లేని సమస్యలు వస్తాయి. మీరు మా దగ్గర చికిత్స సమయంలో ఏ విధమైన డైట్ తీసుకోవాలి అనేది మా డాక్టర్లు, మా డయటీషియన్లు మీకు చెబుతారు. అలా ఫాలో అయితే సరిపోతుంది. అంతే కాదు మా వెయిట్ రిడక్షన్ చికిత్స తో మీ పొట్ట తగ్గిపోతుంది. నిదానంగా బరువు కూడా తగ్గి మంచి హేండ్‌సమ్ ఫిగర్‌ని మీ స్వంతం చేసుకోవచ్చు. **అమ్మాజీ, ఝాన్సీ**

మీ ప్రశ్నలను పంపవలసిన చిరునామా
501, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్
కమ్మసంఘం, అమీర్‌పేట
హైదరాబాద్ - ఫోన్: 3747121

**యూనిక్స్ A/C ఒబేసిటీ & హెయిర్ వీవింగ్ స్త్రీలకు, పురుషులకు**

★ హైట్-ఇంక్రీజ్: (లేటెస్ట్ జర్మన్ - టెక్నాలజీ) ★ ఒబెసిటీ: (ఇన్‌స్టంట్ స్లిమ్మింగ్) ★ హెయిర్ వీవింగ్ ★ రిమోవేట్రాన్ (హెయిర్ రిమూవింగ్) ★ ఫేస్‌లిఫ్ట్ ★ బ్రెస్ట్ లిఫ్ట్ ★ వార్ట్స్ రిమూవ్ (పులిపురులు, పుట్టుమచ్చలు తొలగించుట) ★ పర్మనెంట్ కాస్మటిక్ మేకప్ (బ్యూటీ స్పాట్, లిప్‌లైనర్, ఐలైనర్)

ఇంకా అన్నిరకములయిన అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ కొరకు సంప్రదించండి.



**యూనిక్స్ ఒబెసిటీ & హెయిర్ వీవింగ్**

★ సాంబశివపేట 2వ లైన్, నాజ్‌సెంటర్, గుంటూరు-1, ఫోన్: 222584 ★ 408, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, కమ్మ సంఘం ఎంట్రన్స్ ఎదురు, అమీర్‌పేట, హైదరాబాద్, ఫోన్: 3747121 ★ ఎ1, బేస్‌మెంట్. ఆపోజిట్: మెడినోవా, మినర్వా కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికిందరాబాద్, ★ మోడి జెరాక్స్ కాంప్లెక్స్, సిరిపురం జంక్షన్, విశాఖపట్టణము, ఫోన్: 545787 ★ దిల్‌సుఖ్‌నగర్ బస్ డిపో ఎదురుగా, ఆంధ్రా బ్యాంక్ పైన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్. ఫోన్: 4064425

అన్నిరకముల ట్రైనింగ్స్ ఇవ్వబడును. ఫోన్ ద్వారా అపాయింట్‌మెంట్ తీసుకుని కలవండి

ఆ రోజు కూడా అందరూ మళ్ళీ యధా ప్రకారం భీష్ముడి చుట్టూ చేరారు.

'తాత గారూ! రాజులకు ఆదరించ తగినవారూ, ఆదరించ తగని వారూ ఎవరు?' ధర్మరాజు ప్రశ్నించాడు.

# వందే భారతం

ప్రయాగ రామకృష్ణ

'ఓర్పు, సత్యం, ధర్మం, శీలం గలవాళ్ళూ, చంచలత్వం, గర్వం, నిష్కారణ కోపం లేని వాళ్ళూ, కార్య విచారం సరిగా చేయగలిగే వాళ్ళూ రాజుకు కావలసిన వాళ్ళు. క్రూరుడు, లోభి, నేరాలు చెప్పేవాడూ, జడుడూ, కృతఘ్నుడూ, అబద్ధమాడేవాడూ, నిందలు పడే వాడూ, పిరికి వాడూ, నీతిలేని వాడూ, వ్యసనపరుడూ విడిచిపెట్టదగినవాళ్ళు. అధములందరిలోకీ అధముడు కృతఘ్నుడు' అంటూ భీష్ముడు ఒక కథ చెప్పాడు.

xx xx xx xx xx xx xx xx xx

పూర్వం గౌతముడనే పిల్లవాడు చెడు సహవాసాలు చేసి పాడైపోయాడు. ఎప్పుడూ కామలోలుడై తిరుగుతూ వుండేవాడు. అతనో బోయపిల్లను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ఇంక అప్పటినుంచి వేటకు వెళ్ళడం, మాంసం తినడం కూడా నేర్చుకున్నాడు. విలాసాలకూ, భోగాలకూ డబ్బు విపరీతంగా ఖర్చయ్యేది!. అంత డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది? అందుకని వ్యాపారం చేసి సంపాదించాలనుకున్నాడు. కొందరు వర్తకులతో స్నేహం చేశాడు. ఒకసారి వాళ్ళు వర్తకం కోసం దేశాంతరం వెళుతుంటే అతనూ వెళ్ళాడు. వెళుతూ వెళుతూ ఒక పెద్ద అర్ణ్యంలోకి ప్రవేశించాడు. అంతలో ఒక అడవి ఏనుగు వాళ్ళను తరుముకుంటూ వచ్చింది. వర్తకులలో కొందరిని కాలరాసింది. మిగిలిన వాళ్ళు భయపడి తలో దిక్కుకూ పరుగెత్తారు. గౌతముడు కూడా అలా పరుగెత్తి పరుగెత్తి మరో మహారణ్యం చేరుకున్నాడు. అలసిపోయి ఓ చెట్టు నీడన చతికిలపడ్డాడు. ఇంతలో ఎదురుగా నిలబడింది ఒక పెద్ద కొంగ!. పైగా మనుష్య భాషలో మాట్లాడుతోంది. భయపడ్డాడతడు. 'నాయనా! ఎక్కడ నుంచి ఎక్కడకు వెళుతున్నావు? ఏమిటిలా ఆయాసపడుతూ పరుగెత్తుతూ వచ్చావు? ఈ మర్రి చెట్టు నాదేలే!. హాయిగా విశ్రాంతి తీసుకో!. నువ్వు ఈరోజు నాకు అతిథివి. నేను పెట్టే ఆహారం తిని సుఖంగా నిద్రపో!. తరువాత నీ వివరాలు చెబుదువుగాని!. నాకు చేతనైన సాయం చేస్తాను' అని చెప్పి కొంగ వెళ్ళిపోయింది.

గౌతముడు కళ్ళు మూసుకుని ఆలోచిస్తుండగానే కొంగ మళ్ళీ రెక్కల చప్పుడు చేసుకుంటూ వచ్చింది. ఉడకబెట్టిన చేపలూ, పళ్ళూ పట్టుకొచ్చింది. గౌతముడు అవన్నీ తింటూ తన కథంతా చెప్పాడు కొంగకి.



ఆ కొంగ పేరు నాడీ జంఘుడు.

'నాయనా! మనుష్యుల దరిద్రం పోవడానికి మంచి మిత్రుడూ, వెండి బంగారాలూ, బుద్ధి అనే నాలుగు మూల కారణాలని బృహస్పతి చెప్పాడు. ఈ నాలుగింటిలోనూ మంచి స్నేహితుడే చాలా ఎక్కువ. నువ్వూ, నేనూ ఈ రోజు నుంచి మంచి స్నేహితులుగా వుందాం. ఇక్కడికి కొంచెం దూరంలో మధువ్రజమనే పట్టణం వుంది. దాన్ని విరూపాక్షుడనే రాజు పరిపాలిస్తున్నాడు. అతను నా స్నేహితుడు. నువ్వు వెళ్ళి అతడిని కలుసుకో. నేను పంపించానని చెప్తే, నీకు కావలసినంత ధన సహాయం చేస్తాడు' అన్నాడు నాడీ జంఘుడు. గౌతముడు వెంటనే బయలుదేరి మధువ్రజ పురాన్ని చేరుకొని విరూపాక్షుడిని దర్శించాడు. తనను నాడీ జంఘుడు పంపాడని చెప్పాడు. విరూపాక్షుడు అతడిని గౌరవించి అతను మోయగలిగినన్ని మణులూ, బంగారం ఇచ్చాడు. గౌతముడు బ్రహ్మానందపడ్డాడు. రాక్షస రాజు దగ్గర సెలవు తీసుకొని మళ్ళీ కొంగ వున్న మర్రి చెట్టు దగ్గరకు వచ్చాడు. నాడీ జంఘుడు గౌతముడి దరిద్రం తీరినందుకు సంతోషించి ఆ రాత్రికి అక్కడే అతనికి విందు భోజనం ఏర్పాటు చేశాడు. తరువాత ఇద్దరూ విశ్రమించారు. కొంగ చెట్టెక్కి కొమ్మల మధ్య హాయిగా నిద్రపోయింది. కాని గౌతముడికి మాత్రం నిద్ర రాలేదు. మరునాటి రోజు సాగబోయే ప్రయాణం గురించి, అనుకోకుండా వచ్చిన సిరి సంపదల గురించి ఆలోచిస్తున్నాడు. 'రేపటి నుంచి ఈ అడవుల మధ్య ఎన్నో రోజులు ప్రయాణం చేస్తూ వెడితే గాని తన వూరు రాదు. ఏం చేయాలి?' అనుకుంటూ పైకి చూశాడు. కొమ్మల మధ్య ఆదమరచి నిద్రపోతున్న నాడీ జంఘుడు కన్పించాడు.' ఈ కొంగ చాలా బలిష్టంగా వుంది. గాఢ నిద్రలో వుంది. ఇప్పుడు దీన్ని చంపి మూట కట్టుకుంటే ఇల్లు చేరే వరకు ఆకలి బాధ వుండదు' అనుకున్నాడా నీచుడు. వెంటనే ఒక కర్ర తీసుకొని చెట్టెక్కాడు. నాడీజంఘుడి తల మీదా, మెడ మీదా బలంగా మోదాడు. ప్రాణం పోయిందని తెలుసుకున్నాక కిందకు దిగాడు. ఈకలన్నీ పీకి ఎముకలూ, పేగులూ తీసేసి మాంసమంతా మూటగట్టుకున్నాడు. తెల్లవారగానే బంగారం మూటలతో పాటు మాంసం మూట కూడా భుజాన వేసుకొని స్వగ్రామానికి బయలుదేరాడు.

ప్రతిరోజూ కలుసుకునే నాడీ జంఘుడు కనిపించక పోయేసరికి విరూపాక్షుడికి అనుమానమేసి భటులను పంపాడు. భటులు నాడీజంఘుడి మరణ వార్త తెలిపారు. వెంటనే ఆయన మరి కొందరు భటుల్ని తనో మూలకు పంపి గౌతముణ్ణి ఎక్కడ వున్నా బంధించి తీసుకు రమ్మని ఆజ్ఞాపించాడు. వాళ్ళు అరణ్యమంతా గాలించి, అన్ని త్రోవలూ వెదికి గౌతముణ్ణి పట్టి పెడ చేతులు విరిచి తీసుకు వచ్చారు. విరూపాక్షుడు గౌతముడి మొహమైనా చూడకుండా 'వీణ్ణి చంపేసి తినెయ్యండి' అని పెద్దగా అరిచాడు. 'మహారాజా! ఈ కృతఘ్నుడిని తినడానికి మేమంత గతిమాలిన వాళ్ళమా? ఈ పాపాత్ముడి శరీరం తిని మేము పాపం కట్టుకోలేం!' అన్నారు రాక్షస భటులు. తరువాత అతడిని వూరు వెలుపలకు ఈడ్చుకు వెళ్ళారు. తల నరికి అక్కడ పారేశారు. కుక్కలు కూడా అతని శరీరాన్ని ముట్టలేదు.

విరూపాక్షుడు మిత్రుడి మృతదేహానికి అంతిమ సంస్కారం చేసి 'త్రిమూర్తులారా! ఇంద్రాది దేవతలారా! అష్ట దిక్పాలకులారా! నా మిత్రుడు నాడీ జంఘుడు బ్రతికి వున్నన్నాళ్ళూ పరోపకారమే పరమభాగ్యంగా భావించాడు. కలలో కూడా ఎవరికీ హాని తలపెట్టలేదు. అలాంటి ఉత్తముణ్ణి మళ్ళీ బ్రతికించి మీ గొప్పదనాన్ని నిరూపించుకోండి!' అని ప్రార్థించాడు. ఇంతలో అక్కడికి ఒక కామధేనువు వచ్చింది. నాడీ జంఘుడి చితి సమీపంలో నిలబడి దూడకు పాలిస్తుంటే ఆ పాల నురుగు వెళ్ళి చితి మీద పడింది. నాడీ జంఘుడు పునీతుడయ్యాడు. ఎప్పటి ఆకారంతో మళ్ళీ మామూలుగా నవ్వుతూ ఎదురొచ్చాడు. విరూపాక్షుడి ఆనందానికి అవధుల్లేవు. మిత్రుణ్ణి గాఢగా కౌగలించుకున్నాడు. నాడీ జంఘుడు వెళ్ళి కామధేనువుకు నమస్కరించి దూడను బుజ్జగించి వాటి చుట్టూ ప్రదక్షిణం చేశాడు. ఆ తరువాత బ్రహ్మాది దేవతలు ప్రత్యక్షమయ్యారు. నాడీ జంఘుడిని ఏం వరం కావాలో కోరుకోమంటే 'గౌతముడు తెలిసో తెలియకో తప్పు చేశాడు. సహవాస దోషం వల్ల పాడైపోయిన వాడు కనుక 'మిత్ర అనృతం' అని తెలుసుకోలేక పోయాడు. ఏది సత్తో, ఏది దుస్సో తెలుసుకోలేని అజ్ఞానంలో పాపపు పనులు చేశాడు. ఏమైనా నేనెందుకు బ్రహ్మహత్యకు కారణం కావాలి? దయ వుంచి అతడిని బ్రతికించండి' అని అర్థించాడు. నాడీ జంఘుని కోరికను మన్నించి దేవతలు గౌతముడికి మళ్ళీ జీవం పోశారు. విరూపాక్షుడి భటులు మళ్ళీ అతని ధనమంతా అతనికిచ్చి సాగనంపారు. 'ధర్మనందనా! కృతఘ్నత కంటే దారుణమైన పాతకం మరొకటి లేదు. మిత్ర ద్రోహులనూ, కృతఘ్నులనూ తక్షణం విడిచి పెట్టేయాలి. ఉత్తముడైన మిత్రుడు ఇహపర సుఖాలు కలిగిస్తాడు. ధనం కంటే కూడా సన్మిత్రుడే ఎక్కువని పెద్దలు చెబుతారు. ఉత్తములూ, గుణవంతులూ అయిన మిత్రుల్ని సంపాదించుకుని సుఖంగా వుండు!' అని భీష్ముడు ధర్మరాజుని దీవించాడు.

# కొత్త కెరటం

## అమ్మ ఆవేదన

అమ్మ కడుపులో ఊపిరి పోసుకుని
అమ్మ ప్రాణంలో మరో ప్రాణంగా జీవిస్తూ
అమ్మ ఒడిలో కళ్ళు తెర్చి
అమ్మ పాలతో ఆకలి తీర్చుకుని
అమ్మ దేహం మీద ఎగిరి
అమ్మ తన కౌగిలినే ఊయలలో ఊహ నేర్పించి
ఓ ప్రయోజకుడుగా తీర్చిదిద్ది
ముసలి ఒంటరి పక్షి ఆకాశాన్ని ఈదుతూ ఈదుతూ
ఈదలేక చేతకాక గమ్యాన్ని చేరలేక
బతకు లేక చావు రాక
తన జానెడు పొట్టలో తను ప్రాణం పోసిని
తనయుడాదు కుంటాడన్న ఆశతో
చేరదీయరా కొడుకాని చేతులు చాపితే
పట్టణాన్ని పాలించే రాజయినా
ఓ అమ్మకు కొడుకేనని మరిచి
తాళి కట్టిన ఆలి ఒడిలో వాలిపోయి
గోరు ముద్దలు తినిపించే చేతిని కాదని
ఓ పనిమనిషిని గా వ్యవహరిస్తున్నాడు
ఈనాటి సమాజంలో పౌరుడు
అలాంటి అమ్మకు మిగిలేవి
తేనె దారుల వంటి కన్నీళ్ళు మరవలేని
తీపి కళగా మిగిలి పోతూ
ఆవేదనతో కుళ్ళి కుళ్ళి ఏడుస్తుంది
ఈ సృష్టిలో అమ్మగా
ఈ సృష్టి మొదలయింది ఒక అమ్మతోనే
ఈ సృష్టి సృష్టించింది ఒక బ్రహ్మయితే
ఆ బ్రహ్మను సృష్టించి
ఈ సృష్టికి జీవం పోసింది అమ్మ
అలాంటి ఆ బ్రహ్మ
సృష్టిలో అమ్మ జీవితాన్ని తిరిగి రాయలేకపోతే
సృష్టిలో ఇలాంటి కొడుకులను
సృష్టించిన ఆ బ్రహ్మతే తప్పు
అలాంటి కొడుకులను కన్న
అమ్మలదేలవుతుంది తప్పు.

పి. రమేష్ రెడ్డి(బి.కాం)

నువ్వెళ్ళి పోయాక
గలగలమని పారే ఒక సెలయేరు
ఉరకలు వేసే ఒక జలపాతం
హఠాత్తుగా మూగబోయినట్టుంది
నీ కబుర్లు సృష్టించే సందడిని
నీతోనే తీసుకుని నువ్వెళ్ళిపోయాక
నీ కెక్కడినుండి లేవ బుద్ధి కాదు
నువ్వు లేని ఈ తోట కూర్చోబుద్ధికాదు
ఏవిటో నా మనసు నాకే అర్థంకాదు
నవ్వు లేని లోటు నన్నే కాదు
పార్కు పార్కు నంతటనీ బాధిస్తుంది
చెట్టూ పుట్టా అన్నీ స్తబ్దంగా చూస్తుంటాను
ఆ స్తబ్దతతో నిశ్శబ్దంగా,
మన జ్ఞాపకాలు తోడుగా
సర్వం మరిచిగడిపేస్తుందీ..
ఇక లేవండి సార్. గేటు మూసేస్తాను.
అంటూ వస్తాడు వాచ్‌మేన్
తిరగి మనిద్దరం కలుసుకోగానే
రేపటి సాయంత్రం త్వరగా రావాలని
మరీ మరీకోరుకుంటూ
అక్కడ నుంచి లేస్తాను నేను.

- పైడికొండల వెంకటేశ్వరరావు.

## వేదన

మౌనప్రేమలో పడిన నాకు
మౌనంకు అర్థము తెలుసు.
ప్రేమలో నిరీక్షించే నాకు
నిరీక్షణ ఎలాంటితో తెలుసు
ప్రేమకు దగ్గరలో ఉన్న మనకు
మనుషులకు దూరం అయినా పరవాలేదు
ఎదురుచూపులో ఎంతో అనుభూతి వుంది
తీయని కలల పందిరిమనకేకాచివుంది
అలాగని నిరీక్షణ నిరంతరం నిలవాలని కాదు
నా ప్రేమ బలంతో నీకర్తవ్యము నెరవేరాలి.
ఎదురు చేసే నాకు నిరంతరం నీతోడు నిలవాలి అని.

రమాశ్రీ పెద్దింటి.

## మానవత్వం

చూశాను ఎంతో మంది స్నేహితుల్ని
నిన్నాను నీ కోసం
ఏమైనాచేస్తం అన్న మాటల్ని
కానీ ఎవరూ ఏమీ చెయ్యరు
కష్టాల కడలిలో నీవున్నపుడు
కన్నెత్తి అయినా చూడరు.
అడక్కుండానే చెట్టు
నీడనిస్తుంది.
అడక్కుండానే మబ్బు
వర్షాన్ని కురుస్తుంది
అడక్కుండానే కోయిల
మధుర గానాన్ని విన్పిస్తుంది
అడిగినా మనిషి
తోటి వాడికేమీ చెయ్యడెందుకో
అన్పిస్తుంది
ప్రతివాడూ తన కున్న దానిలో
కొంత సాటివాడికిస్తే
మనిషికి మనిషికి మధ్య మిగిలే
అంతరాలు ఇక కాస్తే
ఏమి పట్టుకొచ్చాం
తిరిగి తీసుకెళ్లడానికి
త్యాగంలోనే వుంది కదా
మానవత్వపు ఉనికి

చింతా గణపతిరెడ్డి